RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతులు 2

వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:64 | ఎడిటర్. బి. వెంకన్న | ఆదివారం,జూన్22,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## క్వారీ యజమానికి బెదిరింపులు

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్..14 రోజుల రిమాండ్



**హనుమకొండ,జూన్21 తెలంగాణ పత్రిక :** క్వారీ యజమాని మనోజ్ రెడ్డిపై బెదిరింపు కేసులో అరెస్టయిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి కాజీపేట రైల్వే కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఇరు వాదనలు విన్న జడ్జి నాగలీల సుస్మిత 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు కౌశిక్ రెడ్డిని ఖమ్మం జైలుకు తరలించారు. పటిష్ట భద్రత నడుమ కౌశిక్ రెడ్డిని ఖమ్మం తరలించనున్నారు. అర్ధరాత్రి అరెస్ట్ అనంతరం.. ఉదయం నుంచి సుబేదారి పీఎస్ దగ్గర హైడ్రామా కొనసాగతోంది. క్వారీ యజమాని మనోజ్ రెడ్డి కుటుంబ ఇప్పటికీ భయపడుతోందని ప్రభుత్వ అడ్వకేట్ తెలిపారు. మరోవైపు.. ఇది

➤ మిగతా 2వ పేజిలో..

## పెన్షన్ అవకతవకలపై ప్రభుత్వం ఫోకస్..!

### డిజిటల్ ఆడిట్ దిశగా అడుగులు..

**(తెలంగాణ పత్రిక బ్యూరో)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న చేయూత,ఆసర పెన్షన్‌ల పంపిణీలో ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో,ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలోనే ఉపాధి హామీ పథకం తరహాలో ఇప్పుడు చేయూత పెన్షన్ల పంపిణీపై కూడా సామాజిక తనిఖీలు నిర్వహించాలని యోచిస్తోంది.ఇందుకోసం పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 44.20 లక్షల మందికిపైగా ప్రజలు చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో వృద్ధులు 16.44 లక్షలు, వితంతువులు 15.85 లక్షలు, దివ్యాంగులు 5.16 లక్షలు,ఒంటరి మహిళలు 1.43 లక్షలు,గీత కార్మికులు 67 వేల మందికిపైగా ఉన్నారు. అలాగే బీడీ కార్మికులు, చేనేత కార్మికులు,బీడీ టేకెదారులూ ఈ లబ్ధిదారుల జాబితాలో ఉన్నారు. ప్రస్తుతం సాధారణ పెన్షన్ రూ.2,016 కాగా, దివ్యాంగులకు రూ.4,016 చొప్పున మంజూరవుతోంది.అయితే ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ల పంపిణీలో

➤ మిగతా 2వ పేజిలో..




## కొనసాగుతున్న రైతుభరోసా నగదు జమ

### 9ఎకరాల వరకు ఉన్నవారికి నగదు బదిలీ

**హైదరాబాద్, జూన్21 తెలంగాణ పత్రిక :** అన్నదాతలను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి నగదును జమ చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా 9 ఎకరాల వరకు ఉన్న రైతులకు నగదు జమ అయ్యింది. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేస్తోంది. గత కొద్దిరోజుల నుంచి ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. శుక్రవారం 7 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం 905.89 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. శనివారం 9 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు 66.19 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసింది. భూమి పరంగా .. 106 లక్షల ఎకరాలకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## హెచ్ఐవీ వ్యాధిని అదుపుచేసే ఇంజెక్షన్..!

- ఏడాదికి రెండుసార్లు తీసుకుంటే 99.9 శాతం రక్షణ.
- రోజువారీ మాత్రల అవసరం లేకుండా హెచ్ఐవీని సమర్థంగా నిరోధించే అవకాశం.




**(తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో)**
హెచ్ఐవీ మహమ్మారిపై దశాబ్దాలుగా సాగుతున్న పోరాటంలో ఒక కీలకమైన ముందడుగు పడింది.హెచ్ఐవీ ని సమర్థవంతంగా నిరోధించగల సరికొత్త దీర్ఘకాలిక ఔషధం లెనకాపవిర్(యెజ్టుగో)కు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్డీఏ) ఆమోదం తెలిపింది.ఏడాదికి కేవలం రెండు ఇంజెక్షన్లు తీసుకోవడం ద్వారా హెచ్ఐవీ నుంచి దాదాపు పూర్తిస్థాయిలో రక్షణ పొందవచ్చని తేలడం ప్రపంచవ్యాప్తంగా

➤ మిగతా 2వ పేజిలో..

## భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

### అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జూన్21 తెలంగాణ పత్రిక :** భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు

➤ మిగతా 2వ పేజిలో..

## డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 21 తెలంగాణ పత్రిక :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధమైంది. మే నెలలో 4021 మంది డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది. డయాలసిస్ పేషెంట్లకు నెలకు ప్రభుత్వం రూ.2016 మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4011 మందికి మాత్రమే డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు వచ్చేవి. ఒక్క మే నెలలోనే అంతకు మంచి పెన్షన్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది. మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్దిదారులని ప్రభుత్వం ఎంపిక చేస్తోంది. మొదటగా డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లు మంజూరు చేయడానికి ఒకే చెప్పింది.

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య : పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,జూన్21 తెలంగాణ పత్రిక :** అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు.

## ఎడ్‌సెట్ ప్రవేశ ఫలితాలు విడుదల


**హైదరాబాద్, జూన్21 తెలంగాణ పత్రిక :** బీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ వర్సిటీ ఉపకులపతి కె.ప్రతాప్‌రెడ్డి తదితరులు ఫలితాలను విడుదల చేశారు. 32,106 మంది ఎడ్‌సెట్ పరీక్ష రాయగా 30,944 మంది (96.38శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ ర్యాంక్ గణపతిశాస్త్రి(హైదరాబాద్) 126 మార్కులు, రెండో ర్యాంకు శరత్‌చంద్ర (హైదరాబాద్) 121 మార్కులు, మూడో ర్యాంకు నాగరాజు (వరంగల్) 121 మార్కులు సాధించారు.

## అరెస్టులను ప్రశ్నిస్తున్నందుకు సిగ్గుండాలి : బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జూన్21 తెలంగాణ పత్రిక :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఖండిస్తున్నందుకు సిగ్గుండాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. పైసల దందాలో కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అయ్యారని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్‌రావు ఒక్క దొంగకి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి ఏమైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. పైసల కోసం క్రషర్ వాళ్లని బ్లాక్‌మెయిల్ చేసినందుకు కౌశిక్‌రెడ్డిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కౌశిక్‌రెడ్డిది బ్లాక్‌మెయిల్ చరిత్ర అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని విమర్శించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి కౌశిక్‌రెడ్డి చాలా పైసలు తీసుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను బయట దేశాలకు పంపించినట్లుగా కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూశారని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడారు.

## దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

- నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు
- దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్



**హైదరాబాద్,జూన్21 తెలంగాణ పత్రిక :** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు.

➤ మిగతా 2వ పేజిలో..

## బీజేపీ పార్టీ పట్టణ మండల వికసిత్ భారత్ మండల సంకల్ప సభ



**నర్సంపేట జూన్ 21 తెలంగాణ పత్రిక**
భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సేవా – సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాలను ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా ఈరోజు నర్సంపేట పట్టణం నర్సంపేట మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు వికసిత్ భారత్ అమృతకాలం సేవా పరిపాలన, సుపరిపాలన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేస్తూ, అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలి ప్రతి బూత్ అధ్యక్షులు ఒక సైనికుడి గా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం డిజిటల్ ట్రాన్సాక్షన్ లో 100 శాతం అధిగమించి. భారత ప్రభుత్వం 40శాతం సంకల్పం సాధించిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు. అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనత అన్నారు. 2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టి న ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు. పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కునమల్లా పృథ్వీ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామ్ చందర్ ,జిల్లా నాయకులు మల్యాల వినయ్ ,కుంభం కోమల్ రెడ్డి ,శీలం సత్యనారాయణ ,పట్టణ,మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 21 తెలంగాణ పత్రిక)**
ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ ఆద్వర్యంలో దళితులు కమీషన్ చైర్మన్ కు పిర్యాదులు అందజేశారు.యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన దళితులు, గ్రామంలో సర్వే నెంబర్ 726, 851లో సుమారు 300 ఎకరాల సీలింగ్ భూమిని 1988, 89 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం భూమి లేని నిరుపేద దళితులకు పంపిణీ చేసిందని , కానీ ఇప్పటి వరకు అట్టి భూమిని "బాగ పంపిణీ" చేయని కారణంగా దళితుల్లో కక్షలు పెరిగి గొడవలు జరుగుతున్నాయని వారు కమీషన్ కు తెలిపారు.గతంలో అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని,తమరు దళితులకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి కొమురయ్య కు గ్రామానికి చెందిన దళితులు బర్ల ఈదయ్య,నల్ల కృష్ణ,మాజీ సర్పంచ్ బర్ల ఈదయ్య తదితరులు విన్నవించారు.అలాగే మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 103 లో గత 40 సంవత్సరాలుగా భూమి లేని దళితులం ప్రభుత్వ భూమిని సాగు చేసుకొని జీవిస్తున్నామని,ఇటీవల గ్రామానికి చెందిన కొందరు మాపై దౌర్జన్యం చేస్తూ,మాకు బాట లేదని, కులం పేరుతో దూషిస్తున్నారని,మారణాయుధాలు తో మాపై దాడి చేసారని,మేము మోత్కూరు పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు కమీషన్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన వారిలో పట్టెటి స్వామి,తొంట పాండు కుమార్, తొంట యాదగిరి తొంట బిక్షపతి తదితరులు ఉన్నారు.పై ఫిర్యాదులను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్,జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు ఎండార్స్ చేసారు.పిర్యాదు దారులకు న్యాయం చేస్తామని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తెలిపారు.

### పంచముఖి హనుమాన్ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారము

**పంచముఖి హనుమాన్ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న షబ్బీర్ అలీ**
కామారెడ్డి , జూన్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీపంచముఖ హనుమాన్ కాలనీలో శ్రీ పంచముఖ హనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గ కమిటీ శనివారం పదవి ప్రమాణం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ పంచముఖి దేవాలయ కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ కమిటీకి అధ్యక్షులుగా వైద్య కిషన్ రావు, సభ్యులుగా కొత్త భీమ్ రాజు, బొట్టు శీను, రెడ్డి గంగమని,గజవాడ శంకరయ్య,శ్రీనివాస వీర వెంకట వర కృష్ణ ప్రసాద్ లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కార్యక్రమానికి దేవాదాయ శాఖ పరిశీలకులు బి కమల,ఈవో పీ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ కే సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్రావు, పట్టణ అధ్యక్షులుపండ్ల రాజు,మాజీ కౌన్సిలర్ కళ్ళ గణేష్, ఇతర కాంగ్రెస్ నాయకులు,41 వ వార్డు కాలనీవాసులు కామారెడ్డి పట్టణ వాసులు పాల్గొన్నారు.

# పెన్షన్ అవకతవకలపై ప్రభుత్వం ఫోకస్..!

**మొదటిపేజీ తరువాయి..** అవకతవకలు జరుగుతున్నట్టు ప్రభుత్వానికి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెన్షన్ల విధానంలో అవకతవకలను నివారించి, పారదర్శకతను పాటించేందుకు సామాజిక తనిఖీలు చేపట్టే విషయమై ప్రభుత్వం దృష్టి సారించింది. జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్నట్లుగా, చేయూత పెన్షన్లపై కూడా సామాజిక తనిఖీలు చేయాలన్న ప్రణాళిక కొనసాగుతోంది.ఈ తనిఖీల ద్వారా అక్రమాలను గుర్తించి, బాధ్యులపై చర్యలు తీసుకోవడమే ముఖ్య ఉద్దేశ్యం. నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిగితే,తక్షణమే నివేదికలు సమర్పించి నష్టాన్ని రికవరీ చేయాలని అధికారులు భావిస్తున్నారు.పరిశీలనలు ప్రారంభించే ముందు మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులకు సదరు విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించనుంది. తద్వారా వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడం, వాస్తవ లబ్ధిదారులకు ప్రభుత్వం సేవలు అందించనుంది.

## హెచ్ఐవీ వ్యాధిని అదుపుచేసే ఇంజెక్షన్..!

**మొదటిపేజీ తరువాయి..** ఆశలు రేకెత్తిస్తోంది.ప్రస్తుతం హెచ్ఐవీ నివారణకు ప్రీ-ఎక్స్‌పోజర్ ప్రొఫైలాక్సిస్ (ప్రెప్)గా పిలిచే మందులు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ,రోజూ మాత్రలు వేసుకోవాల్సి రావడం చాలా మందికి ఇబ్బందికరంగా మారింది.అయితే,క్రమశిక్షణ లోపం వల్లే వాటి ప్రభావం పరిమితంగా ఉంటోంది.ఇప్పుడు యెజ్టుగో టీకాను బ్రేక్ త్రూగా భావించవచ్చు. ఈ ఔషధంపై గిలియడ్ రెండుసార్లు నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్‌లోనూ మంచి ఫలితాలు వచ్చాయి.ఒకదాంట్లో వందకు 100 శాతం ఫలితాలు రాగా,రెండో దాంట్లో 99.9 శాతం ఫలితాలు కనిపించాయి. అయితే,ఇంజెక్షన్ తీసుకున్న ప్రదేశంలో నొప్పి, తలనొప్పి,వికారం వంటి కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ కనిపించినట్లు నివేదికలు తెలిపాయి. ధరపై ఆందోళనలు.. అందరికీ అందుబాటులోకి వస్తుందా..?
లెనకాపవిర్ టీకా అద్భుతమైన ఫలితాలు సాధించినప్పటికీ ఈ ఔషధం ధర ఎక్కువగా ఉండొచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలో,ప్రతి రెండు నెలలకు ఒకసారి ఇంజెక్షన్ ద్వారా తీసుకునే కాబోటెగ్రావిర్ అనే మరో హెచ్ఐవీ నివారణ మందు వార్షిక ఖర్చు పదివేల డాలర్లలో ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దగా ప్రభావం చూపలేకపోయింది.ఇప్పుడు ఈ లెనకాపవిర్ ప్రస్తుత ధర సంవత్సరానికి
28,218 డాలర్లు (సుమారు రూ.24.40 లక్షలు) ఖర్చు అవుతుంది.అయితే,నివారణ కోసం వాడినప్పుడు ఈ ధర తగ్గుతుందని భావిస్తున్నారు.

## భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

**మొదటిపేజీ తరువాయి..** కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాధించింది. మొదట ఎఫ్ఐఆర్‌లో నాన్ బెయిలబుల్ సెక్షన్లు లేవంటూ డిఫెన్స్ లాయర్ వాదించారు. 308 సెక్షన్ 4ని తర్వాత మార్ఛ్గ÷వ్ చేయడంతో నాన్ బెయిలబుల్ కేసుగా మార్చారని లీగల్ టీం కోర్టుకు వెల్లడించింది. కక్ష సాధింపు కేసు అయినందున పాడి కౌశిక్ రెడ్డికి రిమాండ్ విధించవద్దని.. లీగల్ టీం వాదించింది. ఇరు వాదనలు విన్న కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అంతకుముందు బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యేను హన్మకొండ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి వరంగల్ జిల్లా సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ మండలంలో గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఎమ్మెల్యేపై సెక్షన్ 308(2), (4), 352 కింద కేసు నమోదు అయ్యింది. మరోవైపు అక్రమంగా గ్రానైట్ క్వారీని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తే అరెస్టులు చేస్తున్నారని, ఇదంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న నాటకం అంటూ కౌశిక్ రెడ్డి ఆరోపించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కోర్టులో హాజరుపరచే ముందు.. వైద్య పరీక్షల కోసం ఎంజీఎంకు తరలించారు. ఆస్పత్రిలోకి వెళ్లే ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు.. ఈ కాంగ్రెస్ సర్కార్ 20శాతం కమిషన్ సర్కార్.. పోలీస్ ఆఫీసర్ల దగ్గర కమీషన్స్ తీసుకుంటున్నారు ఎమ్మెల్యే నాగరాజు.. అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదం..' అని వ్యాఖ్యానించారు. వైద్య పరీక్షల అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య కాజీపేట లోని రైల్వే కోర్టులో హాజరుపరిచారు. రైల్వే కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. పాడి కౌశిక్ రెడ్డి క్వారీ యజమానిని భయభ్రాంతులకు గురి చేశాడు.. కౌశిక్‌ను డిమాండ్ చేయాలంటూ ప్రభుత్వ న్యాయవాది వాదించారు. పాడి కౌశిక్ రెడ్డి బెదిరింపులతో మనోజ్ రెడ్డి కుటుంబం భయంతో ఉందని తెలిపారు. ఇది కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాదించింది.

## టీయుజేఏసీ ఆధ్వర్యంలో ప్రొ.జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జున్ 21.**
వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక నిర్వహించారు ఈ సందర్భంగా టీయుజేఏసీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించారని ఆయన కొనియాడారు జయశంకర్ సార్ ఆశ సాధన కోసం తెలంగాణ ఉద్యమకాల జాయింట్ యాక్షన్ కమిటీ పని చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు వరికుప్పల మల్లేశం కాసుల కృష్ణ రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్.మండల అధ్యక్షులు గాజుల యాదగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ కొత్త రామచందర్. ఈతప మల్లేశం. గంధ మల్ల గోపాలు జోగు యాదయ్య. నరసింహ. గంధ మల్ల శ్రీనివాస్. దామోదర్. భూపతి రాములు. తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## శంషాబాద్ ఎయిర్పోర్టులో కౌశిక్ రెడ్డి అరెస్ట్



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 21 తెలంగాణ పత్రిక..**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శంషాబాద్ ఎయిర్ పోర్టులో వరంగల్ సుబెదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అక్రమ మైనింగ్ చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నిస్తే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క తన మీద అక్రమ కేసులుబనాయిస్తున్నారని అయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కేసులకు భయపడే వాడిని కాదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఎన్ని కేసులు పెట్టిన ప్రజల కోసం పోరాడుతూనే ఉంటానని ఆయన పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డి విదేశాలకు వెళ్తుండగా అరెస్టు చేసినట్లు తెలుస్తోంది .

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం



**మామడ మండల్ రిపోర్టర్ జూన్ 21( తెలంగాణ పత్రిక)**
ఈరోజు అంతర్జాతీయ యోగ దినోత్సవం లో భాగంగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం ఘనంగా మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం మామడ మండల్ బిజెపి పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ సిందికర్ సాహెబ్ రావ్ గారి జన్మదిన సందర్భంగా మామడ మండల్ కేంద్రంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భత్తుల రంజిత్ కుమార్ అడ్వకేట్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏలేటి లింగారెడ్డి గారు మండల ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీలు ఎల్వి రమణ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోకన్వీనర్ కుశీల పవన్ మండల కోశాధికారి పందిరి సురేందర్ శ్రీనివాస్ ఆశన్న బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా మహారాష్ట్ర దేశీదారు మద్యాన్ని అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు...

**ఎక్సైజ్ సీఐ విజేందర్**



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 21 :-**

అదిలాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా ఎక్సైజ్ శాఖఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు.

**ఎక్సైజ్ శాఖ వివరాల ప్రకారం**

బోరజ్ మండలం పెండల్వాడ గ్రామానికి చెందిన అశోక్, అలాగే ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీమ్సరి గ్రామానికి చెందిన కాకేర్ల అరుణ్, తాంసి మండలంలోని లింగుగూడ గ్రామానికి చెందిన టేకం రజిత అక్రమంగా మహారాష్ట్ర దేశీదారు మద్యాన్ని అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ విజేందర్ మాట్లాడుతూ నేటి తరం యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. అలాగే గుడుంబా గంజాయి తయారు చేసే వారిపై ఇడియట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు..

## వెంకటాచల దివ్య క్షేత్రంలో ఏకాదశి పురస్కరించుకొని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ దంపతులు ఘనంగా పూజలు చేశారు





**సదాశివపేట, జూన్ 21, (తెలంగాణ పత్రిక )**

శనివారం నాడు సదాశివపేట మండలంలోని వెంకటపురం గ్రామంలో వెంకటచల దివ్య క్షేత్రంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు. మరియు భక్తులు ఏకాదశి పురస్కరించుకొని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తిశ్రద్ధలతో అర్చనలు చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చిలువరి వెంకటేశం, సెక్రటరీ తాటికొండ నాగనాథ్ ఆలయ అర్చకులు అఖిలేష్ పంతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివకుమార్, శైలేందర్ రెడ్డి, మరియు పవన్, సుధాకర్, పట్నం సుభాష్, సత్యనారాయణ, గణేష్, సందీప్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంకు హాజరైన పోలీస్ కమిషనర్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక )**




**జూన్ 21:**

ఈ రోజు నిజామాబాద్ నగరం లోని శ్రీరామ గార్డెన్ ఆర్మూర్ రోడ్ లో గల శ్రీరామ గార్డెన్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వారి ద్వారా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, హాజరయ్యారు.మొట్ట మొ దలు జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ మన జీవితంలో ఒక భాగంగా యోగా ఉండాలని ఆయన సూచించారు శారీరిక మానసిక ఆధ్యాత్మిక సమతుల్యతకు దోహదపడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుంది అన్నారు. యోగా అనేది శరీర దృఢ త్వానికి మనసు ప్రశాంతతకు చాలా ఉపయోగకరమైన దాని సూచించారు. యూవత డ్రగ్స్ వాడకం తగ్గించాలని తెలియజేశారు. జూన్ 26వ తారీఖున "" ఆంటీ డ్రగ్స్ డే " రావడం అదే నెలలో 21 వ తారీఖున యోగా రావడం మంచిదని అన్నారు. అనంతరం వివిధ రకాల యోగ ఆసనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్ ) శ్రీ బస్వారెడ్డి , అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) శ్రీ రాంచంధర్ రావ్, నిజామాబాదు ఏసీపీ శ్రీ శ్రీ రాజా వెంకట్ రెడ్డి, అర్బన్ సూర్యనారాయణ , జిల్లా వ్యాప్తంగా గల యువజన సంఘాలు వారు విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు ఉద్యోగులు వ్యాపారస్తులు క్రీడాకారులు మరియు యోగా గురువులు సంగీత డాక్టర్ తిరుపతిరావు గంగాధర్ ప్రభాకర్ వెంకటేశ్వర్లు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన కొమ్మిడి రాకేష్ రెడ్డి..

**వీణవంక ప్రతినిధి, జూన్ 21( తెలంగాణ పత్రిక)**



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన దాసారపు నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, సమాచారం తెలుసుకున్న వెంటనే నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అతిథి డెవలపర్స్ అధినేత, యువ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మానవత దృక్పథంతో అందుబాటులో లేకపోవడంతో తన సూచన మేరకు రాకేష్ అన్న సైన్యం మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యం శనివారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ అన్న యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్, మాజీ సర్పంచు సుజాత లక్ష్మయ్య, మద్దుల ప్రశాంత్,నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డీ, బొంకూరి సమ్మయ్య, లక్ష్మారెడ్డి, మర్రి సంపత్, వికాస్, ఏసు, శ్రీనివాస్, స్వామి దాసు, విద్యాసాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ సాధన స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



**నేరేడుచర్ల: బిజూన్ 21 తెలంగాణ పత్రిక**

తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రధాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ అన్ని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. ఆచార్య జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ అవసరాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేసి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన మహా మనిషి అని, అడుక్కుని తింటానికైనా సిద్ధపడతాము కాని ఆంధ్ర వాళ్ళతో కలిసి ఉండలేమని ధైర్యంతో ఫజల్ కమీషన్ కు తెగేసి చెప్పిన దీశాలి జయశంకర్ సార్ అని ఆయన గుర్తు చేశారు. ఒక అనాధను చేరదీసి పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించి మరొక అనాథతో వివాహం చేసిన ఆదర్శమూర్తి అని, నాన్ ముల్కీగో బ్యాక్ నినాదంతో హైదరాబాద్లో జరుగుతున్న మీటింగ్ కు బయలుదేరిన జయశంకర్ సార్ ఎక్కిన బస్సు ఫెయిల్ కావడంతో ఆరోజు ఆ ఉద్యమంలో పాల్గొలేకపోయారని అదే రోజు ఆయన మిత్రులు అనేకమంది ఆ కాల్పుల్లో చనిపోయారని నేను చనిపోలేక పోయానని ఆయన తరచు బాధపడుతుండే వాడని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ కల సాకారం కాకముందే 2011 జూన్ 21 ఆయన మనకు దూర మయ్యారని, ఆయన కలలు కన్న సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ ఏర్పాటు చేసుకోవడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు జయశంకర్ సార్ చిత్రపటానికి నేరేడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు పూలమాల వేయగా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, జిల్లా కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు చందమల్ల నవీన్, మచ్చ సందీప్, నల్లగొండ లింగయ్య చింతలచెరువు లక్ష్మయ్య పాల్గొన్నారు.

# పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలు ఆపాలి

**ఇరవెండి ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దాడిని ఖండించండి**

**పోడు భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని ఆపాలి**

**తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్**






**పినపాక, జూన్ 21(తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసి పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు దౌర్జన్యాలు పెరిగి పోయాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి వీటిని అరికట్టాలని, పోడు భూములు బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని ఆపాలని తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి డి పున్న%శీ%చంద్, జిల్లా నాయకులు కుంజా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం బూర్గంపాడు లో తెలంగాణ రైతు కూలీ సంఘం కార్యకర్తల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం ఇరవేండి ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దాడులను తెలంగాణ రైతుకూలీ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలిస్తామని నమ్మించి, కొన్ని భూములకు పట్టాలిచ్చి, మరికొన్నిటికి ఇవ్వకుండా మరోపక్క ఫారెస్ట్ అధికారులను అడ్డం పెట్టుకొని, టార్గెట్లు పెట్టి ఆదివాసీల భూములను బలవంతంగా లాక్కొని, ఏజెన్సీ ఆదివాసి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని ఓటమిపాలయ్యిందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీల సాగులో ఉన్న చివరి ఎకరా వరకు పోడు భూములకు పట్టాలిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, ప్రభుత్వం నుండి ఇంకా ఎలాంటి స్పష్టత రాకముందే ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహం ఏజెన్సీలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తున్నాయని, వెంటనే ఫారెస్ట్ అధికారులు అదుపు చేసి ఈ సమస్యను పూర్తిస్థాయి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక మారుమూల ఆదివాసీ గ్రామాల ప్రజలు కేవలం ఓటర్లుగానే మిగిలిపోతున్నారు తప్ప అక్కడ ఎలాంటి అభివృద్ధి జరగటం లేదని అన్నారు. గతంలో సర్వే చేసిన పోడు భూములను పట్టాలు ఇవ్వకుండా ఏ కారణాలతోవాటిని పెండింగ్ లో ఎందుకు పెట్టారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ ఇటీవల ఫారెస్ట్ అధికారుల దాడులు, పెరగడమే కాకుండా తిరిగి ప్రజలపై తప్పుడు కేసులు బనాయించుటకు ప్రజలే తమపై దాడి చేసినట్లు కేసులు నమోదు చేస్తూ సరికొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని, ఇలాంటి తప్పుడు పద్ధతులు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుటకు దోహదం చేస్తాయని, వెంటనే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి వీటిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మానవతావాదులు అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలేం మమత, జిల్లా అధ్యక్షురాలు కుంజ సోమక్క, సహాయ కార్యదర్శి సోంది గోపమ్మ, తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరసింహారావు, జిల్లా నాయకులు సోడె రామకృష్ణ, పూజిత, శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా యోగాను చేసుకోవాలి పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.





**సంగారెడ్డి జూన్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాసంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కళాశాలలో 11వ, అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రా విన్న ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు చేశారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులు, విద్యార్థులు యోగను నిత్యజీవితంలో అనుసరించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రవీణ్ని మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు అన్నారు ప్రతి ఒక్కరూ దినచర్యలో యోగను అలవాటుగా చేసుకోవాలి అని ఆకాంక్షించారు. యోగ అభ్యాసం ద్వారా విద్యార్థులు శరీర ఆరోగ్యంగా ఉండేలా, మానసిక స్థిరత్వాన్ని పొందేలా చేయవచ్చును అలాగే చదువుపై దృష్టించి కేంద్రీకరించే సమాజం పెరుగుతుంది. యోగ అభ్యాసం విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు ఏకాగ్రత పెంపుదాలకు దోహదం చేస్తుందని నిత్యజీవితంలో యోగ భాగం అయితే విద్యార్థులు అభ్యాసం, అభివృద్ధిలో ముందంజలో ఉంటారు అన్నారు. యోగ సాధన ద్వారా విద్యార్థులు మెరుగైన ఆరోగ్యం చురుకుదనం సాధించగలుగుతారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాయత్రి దేవి, మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి బిడబ్ల్యుఓ లలిత కుమారి. యువజన సేవల శాఖ అధికారి కాసింబి, శాఖ అధికారులకు పలు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పోలీస్ శాఖ అధికారులు కళాశాల అధ్యాపకులు, ఎన్సిపి విద్యార్థులు విద్యార్థినిలు సిబ్బంది స్థానిక పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

**సంగారెడ్డి పోలీసు పరేడ్ మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు**






సంగారెడ్డి పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పరతోష్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఎస్పి పరతోష్ వంకాజ్ పోలీస్ అధికారుల చేత యోగ ఆసనాలు చేయించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రతిరోజూ గంట పాటు యోగ సాధన చేస్తే ఫిట్నెస్ గా ఉంటారని తెలిపారు. ఫిట్నెస్తో పాటు మానసిక ఒత్తిడిని తట్టుకునే శక్తి వస్తుందని ఆయన తెలిపారు. ప్రతి రోజు నిత్యం ఒక గంట పాటు యోగ సాధనలో ప్రతి ఒక్క పోలీస్ అధికారి చేసుకోవాల్సిన దినచర్యగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు పోలీసులు పాల్గొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాసంగారెడ్డిలో వివిధ పాఠశాలల్లో జరిగినటువంటి యోగాసనాలు అందర్నీ ఆశ్చర్యపరిచే విధంగా ఉన్నాయని పాఠశాల యజమానులు తెలిపారు. ఇలాంటి అప్పుడు విద్యార్థులు కూడా ప్రతిరోజు యోగాసనాలు వేసుకుని వారి యొక్క మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలని యోగ ద్వారా అనేక రుక్మతులు నయమవుతాయని యోగా గురువు తెలపడం అయినది.

# నూతన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన నుడా చైర్మన్ కేశ వేణు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 21:**

ఇటీవల నిజామాబాద్ జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టీ వినయ్ కృష్ణ రెడ్డి ని నూడా చైర్మన్ కేశ వేణు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయనతో పాటు నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పార్టీ సారథి నూతన కలెక్టర్ ని సన్మానించడం జరిగింది.

# ఆదిలాబాద్ జిల్లా లో ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమం.

**యోగా వల్ల మానసిక శారీరక ప్రశాంతత లభిస్తుంది.**

**యువత చెడు వ్యసనాల బారిన పడకుండా వ్యాయామం**

**యోగ నిర్వహిస్తూ సన్మార్గంలో పయనించాలి**




**తెలంగాణ పత్రిక- బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- :-**
ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం రోజు పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొని సిబ్బందితో కలిసి యోగ నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దాదాపు 300 మంది పోలీసు సిబ్బంది సామూహికంగా యోగ లో పాల్గొని యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని డీఆర్డీఏ రాథోడ్ రమేష్ ఇచ్చోడ మండల కేంద్రంలోని అమృత్ సరోవర్ ప్రాంగణంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో డీఆర్డీఏ రాథోడ్ రమేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ. యోగాతో మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు.భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ, యోగ అనే అద్భుతమైన శక్తిని కలిగి ఉందని, యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది భారతదేశమే అని గుర్తు చేశారు. యువత చెడు మార్గాల వైపు పయనించకుండా వారి యవ్వన వయస్సులో సన్మార్గంలో పయనిస్తూ యోగా క్రీడలు వాటిలో ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో కొండా లక్ష్మణ్. కిరణ్ చరణ్ పద్య పి ఓ (మోర్డ్), రఘుకుమార్ S ( ఎన్ ఎల్ ఏం ) మురళీధర్ స్పీన్ (క్రడ్) రవీందర్ రాథోడ్ (డిఆర్డిఓ) కుటుంబ రావు (ఆదిలాబాద్.డిఆర్డిఓ) కృష్ణ రావు (అప్డ్) గంగాధర్ (ఎ.ఓ) ఏం.నరేందర్ గౌడ్ (ఎపిఓ) దయాకర్ (ఏపీఎం సురేష్(ఈఓ) ఈ జి ఎస్ స్టాఫ్,ఎల్ కే ఆర్ స్టాఫ్ ,యోగ మాస్టర్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో లబ్ధి కొరకే నామమాత్రపు ' భరోసా తపస్సు చేసిన రైతులు కాంగ్రెస్ కు మళ్ళీ ఓటు వేయరు.

**తక్షణమే కోతలతో పాటు పెండింగ్ భరోసా అందించాలి.జిల్లా తొలి జెడ్పి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్**




**సారంగాపూర్ మండల్ (తెలంగాణ దినపత్రిక) జూన్ 21**
సారంగాపూర్ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రైతు భరోసా కింద ఎకరానికి ఒక సంవత్సరనికి 15 వేల ఇస్తా అని ఇప్పుడు 6000 ఇస్తే ఇంకా 1500 రూపాయలు ఎప్పుడు ఇస్తావ్ అని ప్రశ్నించారు.ఓట్ల కోసం సీట్ల కోసం మాత్రమే మీకు తూతూ మంత్రంగా రైతు భరోసా ఇచ్చారు, కేసీఆర్ మేనిఫెస్టోలో లేకున్న రైతు బంధు విత్తనాలు నాటే సమయానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ నిధులు మంజూరు చేసిన గొప్ప మహానీయుడు అని అన్నారు.అటు పొడుస్తున్న సూర్యుడు ఇటు పొడిచిన కూడా ఎకరానికి 15 వేలు ఇచ్చి తీరుత కేసీఆర్ ఇచ్చే 10 వేలు బిక్షం వేసినట్లు ఉంది అని ఎన్నికల సమయంలో చెప్పింది మీరు కదా...ఇప్పటి వరకు రైతు భరోసా కింద ఒక ఎకరం రైతుకి రూ. 25000 రేవంత్ రెడ్డి సర్కార్ బాకీ పడిందని అన్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో బ్రహ్మాండంగా అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందినవని రైతు బాంధవుడు రైతు నేస్తం కేసీఆర్ అని అన్నారు. ఓట్ల మేనిఫెస్టో అందంగా తయారు చేశావు కానీ అందులో ఏ ఒక్క హామీ కూడా అందుత లేదు అని అన్నారు.రాష్ట్రంలోని కౌలు రైతుల సంవత్సరానికి 12000 ఇస్తా అని అన్నావు మరి వారి సంగతి ఏంటి అని ప్రశ్నించారు.500 రూపాయలు బోనస్ బోగస్ అయిందని అన్నారు. ఓకల్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఏమైందీ...? కేసీఆర్ ఇస్తున్న 2000 వేల పెన్షన్ వస్తుంది కానీ మీరు చెప్పిన 4000 వేల పెన్షన్ ఏమైందీ...?మహిళలకు ఇస్తా అన్న 2500 రూపాయలు ఏమైంది...?మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి బస్సుల సంఖ్య ఎందుకు తగ్గించరో చెప్పాలి అని అన్నారు. సారంగాపూర్ బీర్పూర్ మండలాల్లో కవితక్క సహకారంతో సాగునీరు త్రాగునీరు అందించిన ఘనత కేసీఆర్ అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గానీ రాష్ట్ర మంత్రులకు గానీ ఏ ఒక్క విషయం పై అవగాహన లేదు అని అన్నారు.ఇప్పుడు కోత పెట్టిన 1500 రూపాయలతో పాటు బాకీ పడ్డ 25000 వేలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన పతకాల అమలులో వ్యాపార ధోరణి తో కాకుండా కాకుండా ముఖ్యమంత్రి గా పని చేయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు తెలు రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల గంగా రెడ్డి, మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ ఎండబెట్ల ప్రసాద్, మాజీ సర్పంచ్ బైరి మల్లేష్, మాజీ ఎంపీటీసీ ఒడ్నాల జగన్, యూత్ ప్రెసిడెంట్ మదన్ సీనియర్ నాయకులు , సాంబారి గంగాధర్, అత్తినేని నరేష్ ,చుక్క అంజన్న ,రమేష్, శేఖర్, శ్రీధర్ , భాస్కర్ నాయక్, బాదినేని ,వెంకటేష్ ,భుక్య సుమన్ శ్రీను, లైశెట్టి వేణు, బీ.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన ఎస్పీ నరసింహ, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.




**కోదాడ : జూన్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )**
నేరాల నియంత్రణ శాంతి భద్రతలు కాపాడేందుకు కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కోదాడ పట్టణ వ్యాప్తంగా అమర్చిన 73 సీసీ కెమెరాలతో ఏర్పాటు చేసినటువంటి కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని నేరాలను కట్టడి చేయవచ్చని ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు జిల్లా ఎస్పీ నరసింహ వివరిస్తూ ఎంతో ఖర్చు పెట్టి ఇల్లు కట్టించుకుంటారు. అందులో భాగంగా ఖర్చులో ఖర్చు ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలను దొంగతనాలను అరికట్టవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్ నాయక్, రూరల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సైలు సుధీర్ కుమార్, నవీన్ కుమార్, అనిల్ రెడ్డి, లింగయ్య, రాంబాబు, కోమరగిరి రంగారావు, టిపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, డాక్టర్. జాస్తి సుబ్బారావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్. ధరావత్ దశరథ్, అందే సత్యం, భరత్ రెడ్డి, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు.

**దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి లక్ష్మి దంపతులు**



**కోదాడ : జూన్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )**
కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయం చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి లక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పెద్దలు సింగారెడ్డి హిమబిందు, ఇర్ల నారపరెడ్డి, ఇర్ల శ్రీనివాసరెడ్డి, ఎస్. గోపాలకృష్ణ, రాము, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జె.బండి చిన కోటయ్య, అంచూరి శ్రీధర్ రెడ్డి, ఇ.శశి రెడ్డి. వెంకన్న, ఏ.నాగేశ్వరరావు, బి రవి, సైదులు, దేవా, ఖాదర్, కాసాని సత్యం దంపతులు. గోపి రెడ్డి,పి.మదర్, వీరబాబు, బి. సైదులు, భిక్షం గాంధీ, ఆలయ అర్చకులు భార్గవ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసనం వ్యసనమైతే ఆరోగ్యం పదిలం..!

**11వ ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం**






**తెలంగాణ పత్రిక జూన్ 21**
యోగా.. ఈ పేరు వింటేనే ఓ విధమైన మానసిక ఉల్లాసం మనసును తట్టి లేపుతుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం.. ఆధునిక వైద్య విధానం ఎన్నో పుంతలు తొక్కుతున్న నేటి కాలంలో అంతకుమించి ప్రాచుర్యం పొందుతోంది యోగా. ఎందుకంటే దానికి అంతటి మహాత్యం ఉంది కాబట్టి. పూర్వకాలంలో, వేద కాలంలో ఆచరణలో ఉన్న ఈ యోగ నేడు మళ్ళీ ప్రపంచపు వెలుగులోకి వచ్చింది. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు, ఆయుర్వేద రంగాలకు ప్రతిబింబంగా యోగ మరోసారి తన విశిష్టతను వివరిస్తుంది. మరుగున పడిపోయిన ఈ యోగా పరమార్థాన్ని ప్రపంచానికి తెలియజేసిన యోధుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని చెప్పక తప్పదు. 2014, మే 26న ప్రధానమంత్రిగా ప్రమాణం చేసిన నరేంద్ర మోడీ అదే సంవత్సరం సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితిలో యోగా గొప్పతనాన్ని వివరించారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని.. ఆయుష్షును.. ఆనందాన్ని.. ఉల్లాసాన్ని.. ఉత్సాహాన్ని.. చురుకుతనాన్ని పెంచే విశేషాలు అద్భుతంగా అవగాహన చేశారు. అయితే ఆ సమావేశానికి హాజరైన 193 దేశాల ప్రతినిధులలో 175 మంది ప్రతినిధులు యోగా తీర్మానానికి మద్దతుగా నిలిచారు. ఆ తర్వాత 2014 చివర్లో యోగా డేకు ఆమోదం పొంది, 2015 జూన్ 21న యోగా ప్రపంచ దినోత్సవం గా ప్రాచుర్యం పొందింది. రెండవ దశాబ్దంలోకి అడుగుపెట్టిన యోగా దినోత్సవం ప్రస్తుతం 11 వ యోగ దినోత్సవాన్ని ప్రపంచం విజయవంతంగా నిర్వహిస్తోంది. "మనసును.. శరీరాన్ని సమతుల్యం చేస్తూ, ఆరోగ్యాన్ని అదుపులో ఉంచే ఏకైక శక్తి యోగాకు మాత్రమే ఉన్నది" అని ప్రపంచ పరిశోధకులు కూడా గుర్తించిన విషయం మనందరికీ తెలిసినదే. "ఇది మతపరమైన లేక మరో విధాన పరమైన అంశానికి సంబంధించినది కాదు" అనే విషయం ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ఆధ్యాత్మికతకు, ప్రశాంతతకు, ఆరోగ్యానికి మూలం యోగా. మతమేదైనా, కులమేదైనా యోగా ద్వారా ఆత్మను, శరీరాన్ని శుద్ధి చేసుకోవచ్చు. యోగా అనేది ఐక్యతకు నిదర్శనంగా భావించవచ్చు. ఒకరిని మరొకరితో కలుపుకొని జీవించే వసుధైక కుటుంబానికి నిలువెత్తు నిదర్శనం యోగా సారాంశం. యోగాలోని పలు ఆసనాల వల్ల అనేక లాభాలు మన శరీరానికి, మనసుకు లభిస్తాయి. ఒక విధంగా చెప్పాలంటే "లోక కళ్యాణం కోసమే యోగా" అనుకోవచ్చు. మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అనేది ఓ కళ. ఆ కళకు నిలయం యోగా. యోగాకు పుట్టినిల్లు భారత్. ప్రపంచం మొత్తం కూడా యోగా పరమార్థాన్ని గ్రహించి ప్రపంచ దేశాలు యోగాను ఆచరించడం ప్రారంభించాయి. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా గుర్తించి, తమ వ్యక్తిగత జీవితాల్లో ఆరోగ్యాన్ని ఆనందాన్ని నింపుకుంటున్నాయి. జూన్ 21 న కేవలం యోగా దినోత్సవం రోజు ఫోటో కు ఫోజులు ఇచ్చి, సోషల్ మీడియా ప్రచారానికి మాత్రమే కాకుండా.. యోగా అనేది నిత్యజీవితంలో భాగమైపోవాలి. మనిషికి ఉన్న 24 గంటల సమయంలో శరీరం కోసము, మనసు ఉల్లాసం కోసము కొంత సమయం కేటాయించాలి. నేటి ఉరుకులు పరుగుల జీవితంలో మనిషి జీవితం యాంత్రికమే. కాబట్టి మనసు ప్రశాంతత లేకపోతే ఎంతటి గొప్ప వ్యక్తి అయినా, ఎంతటి వ్యాపారి అయినా తాను ఉన్న రంగంలో రాణించడం అంత సులువు కాదు. కాబట్టి మనిషి తన ప్రయాణం ఎటు వెళ్తున్నప్పటికీ, ఎంత సంపాదిస్తున్నప్పటికీ ఏది సాధిస్తున్నప్పటికీ యోగా తప్పనిసరి చేసుకుంటే మంచిది. యోగాను ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అలవాటు చేసుకోవాలి. అదేవిధంగా కుటుంబ సభ్యులు, రక్తసంబంధీకులు, స్నేహితులు అందరికీ ప్రచారం చేయాలి. యోగ విశిష్టత వివరించాలి. ఆరోగ్యాన్ని, ఆయుష్షను, ఆనందాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి. నేటి ఆధునిక వ్యాయామ విద్యల్లో మనిషి రకరకాల పద్ధతులు కనిపెట్టాడు. అందులో జిమ్ అనేది నేడు ప్రధానంగా కనిపిస్తున్నది. మనిషి తను చేస్తున్న ఉద్యోగము, వ్యాపారము రీత్యా ఆయా సందర్భాల్లో రాత్రి.. పగలు.. సాయంకాలము.. ఉదయము వేళల్లో ఆరోగ్యానికి ఉపకరించే వ్యాయామాలు చేస్తున్న విషయం మనం చూస్తున్నాము. అయితే "అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా విస్తరిస్తున్నప్పటికీ.. వ్యాయామం విషయంలో శరీరానికి, మనసుకు స్వాంతన చేకూర్చే సాధనంలో యోగాను మించినది మరోటి లేదు" అనేది ప్రపంచ పరిశోధకుల నివేదిక. మన శ్వాస మీద ధ్యానం ఉంచి మనసును కేంద్రీకృతం చేసి, శరీరాన్ని మనసును అదుపు పట్టి మేధస్సును పెంచి సాధనం యోగా. రకరకాల ఆసనాలు, ప్రక్రియలు, భంగిమలు శరీరాన్ని విల్లు మాదిరి వంచి నరాలను ఉత్తేజపరిచే ఎన్నో రకాల ఆసనాలు యోగాలో మనకు కనిపిస్తుంటాయి. అందుకే ఉరుకులు పరుగుల జీవితంలో యోగా అనేది తప్పనిసరి అని అనేకమంది వైద్య నిపుణులు, పరిశోధకులు కూడా చెబుతున్నటువంటి విషయం. ముఖ్యంగా "ఆసనం వ్యసనమైతే జీవితం ఆనంద సాగరం" అని ప్రతి వ్యక్తి తెలుసుకోవాలి. ఆసనాలు వేయడం ఒక వ్యసనంగా మార్చుకోవాలి. దుర్లక్షణాలను నిర్మూలించి, మనసులో మాలిన్యాలను కడిగి వేసి, శరీరంలో అవరోధాలు పారదోలి, దేహాన్ని, మనసును బలంగా చేసే సాధనం యోగా. ఇంతటి వైవిధ్య భరితమైన యోగాను ప్రపంచానికి భారతదేశం అందించడం గొప్ప విషయం. అయితే ఇది వృద్ధులు చేసే పని అని కొంతమంది యువకులు చులకన చేసే అవకాశాలు కూడా లేకపోలేదు. అంతకుమించి హిమాలయాల్లో ముక్కు మూసుకొని చేసే మునుల పని యోగా అని వ్యంగ్యాస్త్రాలు విసిరేటటువంటి వ్యక్తులకు కూడా కొలువలేదు. కానీ వయసుకు సంబంధం లేకుండా పురుషులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు అందరూ యోగాలో పాల్గొంటే.. ఎంతటి విభిన్నమైన టెక్నాలజీ తో రంగరించిన జిమ్ కూడా యోగా ముందు దిగదుడుపే. ముఖ్యంగా యోగా అనేది ఎవరికోసమో కాదు, మన శరీరం కోసము..మన ఆత్మ కోసము. మన సౌశీల్యం కోసము. మన శరీర సౌష్టవం కోసము.. మానసిక ప్రశాంతత కోసము అనే విషయం మనసులో బలంగా నాటుకోవాలి. ఇంతటి చక్కటి వైవిధ్యమైన ఆయుర్వేదాన్ని, మానసిక ఔషధాన్ని మనకు అందించిన మహనీయులను స్మరించుకోవాలి. ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా భావించి మన శరీరాన్ని మనం కాపాడుకోవాలని. అటువంటి విషయం గుర్తుంచుకుంటే ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల మాటకు బాసటగా నిలిచిన వాళ్ళం అవుతాము. ఇది ఏదో ఒక పార్టీ, ఏదో ఒక సంస్థ తీసుకువచ్చిన పద్ధతి కాదు.. వేల సంవత్సరాల క్రితమే పతంజలి మహర్షి యోగా లాభాలను, వైవిధ్యాలను ప్రపంచానికి భద్రంగా అందించాడు. ఇందులో శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షుడు సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జీ డాక్టర్ గణేష్ గౌటే బీజేపీ రాష్ట్ర నేత గణేష్ ఉస్తావా సమితి ఖైరతాబాద్ కన్వీనర్ నర్సింగ్ గౌడ్ కేశవ మెమోరియల్ స్కూల్ పిల్లల పలుకొండం జరిగింది

# కోకస్ మన్నూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా -ఆడే గజేందర్

**అంబేద్కర్ విగ్రహానికి తన వంతు సహాయంగా 2 లక్షలు మంజూరు చేసి ప్రొసీడింగ్**

**చేక్ లు అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్**



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 21 :-**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామం లో అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరగా , శనివారం రోజు అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి 2 లక్షల నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ శనివారం రోజు కోకస్ మన్నూర్ గ్రామస్తులు ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్,కోకస్ మన్నూర్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మునేశ్వర్ భీమ్ రావు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు పాట్ల గోవర్ధన్ గ్రామస్తులు యూసఫ్, మౌలానా, కలిమ్ ఆమెరే విష్ణు, పోశెట్టి,యూసఫ్, వినోద్,సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఎంపీఓ సురేష్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన మహిళలు

**వర్షాకాలం విషపురుగులు దోమలతో అనారోగ్యాలు**



**గొల్లపల్లి జూన్21 తెలంగాణ పత్రిక**

గొల్లపల్లి మండలం కేంద్రం లోని గత కొన్ని నెలలుగా డ్రైనేజీ మురుగు నీటితో నానా అవస్థలు పడుతూ నిత్యం అనారోగ్యాలకు గురి అవుతున్నారు. 8వార్డు కాలనీ లో గత కొన్ని రోజులుగా మురికి కాలువనీరు బయటకు పోకుండా ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు,ముఖ్యంగా,ఇళ్ల నుంచి వాడుక నీరు బయటకు వెళ్లే మార్గం లేక,అది ప్రధాన రోడ్లపై చేరి,నిలిచి ఉంటు వర్షం నీరు కూడా కాలువల ద్వారా పారుతు,రోడ్లపై నీరు నిలిచి ఉండటం,దుర్వాసన దోమలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.ముఖ్యంగా ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్లపైనే నిలిచి ఉంటుంది,ఇది ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుంది.దుర్వాసన వస్తుంది,ఇది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.ముందస్తు వర్షాలతో కాలనీ లో నీరు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగి,మలేరియా ఇతర దోమ ద్వారా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.నీరు నిలిచిపోవడం వల్ల రోడ్లు దెబ్బతింటాయి,కాలనీలో మురికి కాలువ నీరు బయటకు వెళ్లే మార్గం లేక 8వ,వార్డు కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి ఎంపీఓ సురేష్ రెడ్డి కి 8వ, వార్డు కాలనీ మహిళలు వినతిపత్రం అందజేశారు

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం..





**కోరుట్ల (తెలంగాణ పత్రిక) జూన్ 21.**

కోరుట్ల పట్టణంలోని సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఉదయం సి ప్రభాకర్ భవన్ ఆవరణలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. యోగ శిక్షకుడు న్యాయవాది ఓటారికారి శ్రీనివాస్ యోగ ఆసనాలు మరియు ప్రాణాయామము చేయించారు. యోగ సాధకులు వివిధ ఆసనాలు ప్రాణాయామము చేసినారు. సి . ప్రభాకర్ గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్న విశ్వనాథం మాట్లాడుతూ యోగ సాధన ద్వారా వివిధ రకాలైన వ్యాధుల నుండి బయటపడే అవకాశం తో పాటు ఆనందంగా జీవించే వీలుందని అన్నారు. అలాగే కోరుట్ల వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య వారి సంఘం సభ్యులతో యోగా కార్యక్రమంలో పాల్గొని సాధన చేశారు. పెద్ద దేవయ్య మాట్లాడుతూ యోగా మానవాళికి లభించిన వరం అన్నారు. అనంతరం యోగా శిక్షకులు న్యాయవాది ఓటారికారి శ్రీనివాసును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో అందే వంశీకృష్ణ, లైబ్రేరియన్ మ్యాకల రాజయ్య, పోతుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన నిర్మాణానికి రూ 50,116/- ఆర్థిక సహాయం అందజేసిన పాడి ఉదయ నందన్...



**వీణవంక ప్రతినిధి, జూన్ 21( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలకేంద్రంలోగంగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతరామచంద్రస్వామి దేవసాధనం నిర్మాణానికై ఆలయ కమిటీ సభ్యులు, గంగారం గ్రామస్తులు ఆర్థికసహాయం చేయాలని,పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని,అడిగిన వెంటనే ఆలయ నిర్మాణానికి మా గ్రామ అభివృద్ధిలోభాగంగా 50,116 రూపాయల తన అనుచరులచే అందజేశారు.గంగారం మాజీ సర్పంచ్ ఆలయ కమిటీ చైర్మన్ పింగిలి కోమల్ రెడ్డి మాట్లాడుతూ.. .వీణవంక ముద్దుబిడ్డ యుఫ్ టీవీ అధినేత పాడి ఉదయ నందన్ రెడ్డి ని మా గ్రామస్తులు వెళ్లి మా గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అడగగానే నేనున్నానని, మీ గ్రామ అభివృద్ధికి మీకు సహాయం చేస్తానని చెప్పారు, మా గ్రామానికి కరోనా విపత్తులో కాలంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు కూడా అందజేశారు. మా గ్రామఅభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నందుకు పాడి ఉదయ నందన్ రెడ్డికి నాతరపున మా గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్ఆలయ చైర్మన్– పింగిలీ కోమల్ రెడ్డి, వైస్ చైర్మన్ – కాసం సంపత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు – పుల్లూరు కుమార్, కూరపాటి కుమారస్వామి, బైరెడ్డి సాయిరెడ్డి, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్, గంగారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టుల..

**సీఎం కుట్రతోనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు ..**

**బి ఆర్ ఎస్ సి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్...**



**వీణవంక ప్రతినిధి, జూన్ 21( తెలంగాణ పత్రిక)**

వీణవంక ముద్దుబిడ్డ, హుజురాబాద్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డిని,రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నదని,రైతుల నుండి ప్రజా ప్రతినిధుల వరకు కేసుల పేరిట అందర్నీ వేధిస్తూ రాక్షసానందం పొందుతున్నదని,ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్, ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తున్నడని,కేసులు, అరెస్టులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కొత్త కాదని, ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తామని, అక్రమంగా అరెస్ట్ చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని వెంటనే విడుదల చేయాలని, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాపర్తి అఖిల్ తో పాటుగా,సిలివేరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి : ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి june21(తెలంగాణ పత్రిక)**

వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ,ఎస్టీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంటయ్య పోలీస్ శాఖ వారిచే వందన స్వీకారం స్వీకరించారు.శనివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్సీ ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి. వెంకటయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు,డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్,కమిటీ సభ్యుల తో కలసి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు వివరిం చారు.

**ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లా డుతూ...**

ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేసి ప్రజలకు నాయ్యం జరిగే లా చూడాలన్నారు. మానవ సేవయే మాధవ సేవగా ఆత్మగౌరవంతో పని చేయాలన్నారు వివిధ శాఖలకు కేటాయించిన వాటాలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు.కుల ధ్రువీకరణ పత్రాలు,తదితర జారీ చేసే విషయంలో అలసత్వం వహించరాదన్నారు.గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కు సూచించారు.జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి సంబంధిత శాఖల అధి




కారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకి కేసులు తదితర సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు.ఎస్సీ ఎస్టీ లకు సరైన న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పదకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్.ఓ.ఆర్) పాటించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఆర్.ఓ.ఆర్ పాటించకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...జిల్లాలో వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కు సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందని కమీషన్ కు తెలిపారు.కమీషన్ చెప్పిన సూచనలు,సలహాలు తూచా తప్పకుండా పాటిస్తామన్నారు.ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,సభ్యులు భువనగిరి పట్టణంలోని సింగన్న గూడెంలో గల అంబేద్కర్ భవనాన్ని సందర్శించి,నిర్మాణ పనులను పరిశీలించారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు.భువనగిరి పట్టణంలోని డా,, బి ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు





వేసి ఘనంగా నివాళాలు అర్పించారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,సభ్యులు రాంబాబు నాయక్, కొనకాటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్,రేణుకుంట్ల ప్రవీణ్ లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు.ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ స్వయంగా స్వీకరించారు.ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు,అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు నాయక్, రేణుకుంట్ల ప్రవీణ్, కొనకాటి లక్ష్మీనారాయణ,జడ్పీ సీఈవో శోభ రాణి,భువనగిరి,చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ( ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ) అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

**ఇల్లంతకుంట జూన్ 21 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండలంలో పలు ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల తో పాటు ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శశికళ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి యోగ మహత్తర సాధనమని ప్రతి ఒక్కరి జీవితంలో యోగ దినచర్యలో భాగం కావాలని అన్నారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట ఆవరణలో యోగ నిపుణులు కాసుపాక కిషన్, మహేశ్, శ్రీనివాస్ లు విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల చేత, యోగ,సూర్యనమస్కారాలు,ఆసనాలు వేయించారు. వాటి ప్రాముఖ్యతను తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగ తప్పనిసరని, మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందని, మానసిక ప్రశాంతత తో ఆరో



గ్యంగా ఉండాలంటే' యోగా'ఉపయోగపడుతుందని సూచించారు. అదేవిధంగా 'మత్తు పదార్థాల నివారణ గురించి అవగాహన కల్పించారు.మత్తును కల్గించే గంజాయి, కొకైన్ లాంటి వాటికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.మాదక ద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఒక సైనికుడిలా పని చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ. మహేశ్ చంద్ర మాట్లాడుతూ ' యోగాసనాల ద్వారా శరీరం,మనస్సు, మెదడును పూర్తిగా ఆరోగ్యంగా ఉంచవచ్చని, జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని



విద్యార్థులకు తెలియ జేశారు.జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వెల్జీపూర్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు,విధ్యార్థులు యోగ సాధన చేయడం జరిగినది.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, సీపీఎస్ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, స్వామిరెడ్డీ,మధు,రాజిరెడ్డి,కుమారస్వామి,అరుణ,అనురాధ విద్యార్థిని,విధ్యార్థులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం పిల్లలకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న సిటీ సెంట్రల్ స్కూల్.

**కోదాడ : జూన్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**

స్కూల్బెస్ట్ అవైలబుల్ స్కీం పిల్లలకు పుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న సిటీ సెంట్రల్ స్కూల్ యాజమాన్యం పై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేసినవిద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల ద్వారా నిరుపేద ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు బిఏఎస్ బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం విద్యను ఉచితంగా అందించాలనే దృఢ సంకల్పంతో అన్ని వసతులు కల్పిస్తూ, డ్రా పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తుందని ఇలా ఎంపికైన విద్యార్థులను జిల్లాలోని పలు ప్రైవేట్ స్కూల్స్ ద్వారా ఉచితంగా విద్యను అందిస్తుందని దానిలో భాగంగా కోదాడ పట్టణంలోని సిటీ సెంట్రల్ మరియు సైదయ్య కాన్సె



ప్ట్ స్కూల్ నందు గత మూడు సంవత్సరాలుగా విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్కూలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు పుస్తకాలు ఇవ్వకుండా బస్సులను పంపించకుండా భోజనాల్ని పెట్టకుండా హాస్టల్ వసతి కల్పించకుండా అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని.దీనిపై స్కూలు యాజమాన్యాన్ని వివరణ కోరగా వారు మీ పిల్లలకు సంబంధించిన గవర్నమెంట్ ద్వారా వచ్చే బిల్లులు ఇంకా రాలేదని అవి ఆగిపోయాయని దాని వల్ల మీకు చదువు చెప్పటం కుదరదని పుస్తకాలు ఇవ్వడం కుదరదని హాస్టల్ వసతి కల్పించడం కుదరదని మొండిగా చెప్పడం జరిగిందని విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు పై చెలగాటమాడుతున్న విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ కి, షెడ్యూల్ తెగల శాఖ మంత్రి కి, విద్యాశాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తామని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుక్కల కృష్ణ, ఏపూరి బ్రహ్మం, కలకొండ సైదులు, సోమపంగు బాల సైదులు, కందుకూరి. సురేష్, రాంపంగు. సైదులు, కల్పన, నిర్మల, పెద్ద సంఖ్యలో విద్యార్థులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యోగాతో జీవితకాల ఆరోగ్యం...

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 21 (తెలంగాణ పత్రిక)**

యోగాతో సంపూర్ణ ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, నేచురోపతి డాక్టర్ రామ కోటేశ్వరరావు అన్నారు.యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో యోగా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నేచురోపతి డాక్టర్ రామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందికి యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి యోగాసనాలు ఆస్పత్రి సిబ్బందితో వేయించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ యోగాపై చైతన్యవంతులు కావాలన్నారు.నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా ఉంటారని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ పారిజాతం,హెడ్ సిస్టర్స్ మంజుల,ఊర్మిళ ఆరోగ్య మిత్ర హెడ్ కాటమయ్య గౌడ్,ఆసుపత్రి సిబ్బంది రోగులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలి. ఎంపీడీవో దామోదర్



**చిన్నశంకరంపేట: జూన్ 20 (తెలంగాణ పత్రిక)**

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు మండలంలోని మిర్జాపల్లి, రుద్రారం, సూరారం, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపికైన లబ్ధిదారులతో మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్, పవన్ కుమార్ గౌడ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మిర్జాపల్లి, సూరారం గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. మిర్జాపల్లి లో 18 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని, సూరారంలో 23 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని తెలిపారు. ముగ్గు పోసిన లబ్ధిదారులు తొందరగా ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చే ఇంటి నిర్మాణ ఖర్చులను పొందాలని సూచించారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లోకేష్ ,పంచాయతీ కార్యదర్శి నర్సింలు, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, పోతరాజు మనోజ్ కుమార్, సంఘం సంజీవులు, భాస్కర్, పవన్ గౌడ్, శంభుని రాజకుమార్ గౌడ్, కార్యదర్శి నాంపల్లి,తోపాటు తదితరులు ఉన్నారు

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలి

**మందమర్రి టౌన్ జూన్ 21 (తెలంగాణ పత్రిక)**

కళ్యాణిఖని సింగరేణి ఉన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం నిర్వహించబోయే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆవిర్భవించి దేశానికి వెలుగులు పంచుతూ ఉద్యోగుల కుటుంబాలు ఉన్నత శిఖరాగ్రానికి చేరడానికి విద్యా అవసరమని భావించిన అప్పటి సీఎండి బి.ఎన్. రామన్ ఆలోచనల నుండి మొట్టమొదటిగా ప్రారంభించుకున్న మందమర్రి కళ్యాణిఖని ఏరియాలోని సింగరేణి ఉన్నత (ఎయిడెడ్) పాఠశాల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ ఉత్సవాలకు సిద్ధమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఎన్ రామన్ ఆలోచనలతో పుట్టుకొచ్చిన విద్యా బోధన విధానం మధ్యలో తగ్గినప్పటికీ ప్రస్తుత చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ నేతృత్వంలో కార్పొరేట్ విద్యాసంస్థలు అందించలేని అప్గ్రేడ్ కోర్సులను అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాముఖ్యతనిస్తూ వారు ఆర్థికంగా, వ్యాపార రంగంలో, విద్యా రంగంలో పట్టు సాధించే విధంగా వివిధ కోర్సులను ప్రవేశపెడుతున్నారన్నారు. రియల్ ఉమెన్ ఎంపవర్మెంట్ నినాదంతో విద్యారంగంలో మహిళలను చైతన్య పరుస్తున్నారని చెప్పారు. మారుమూల ప్రాంత ప్రజలకు కూడా నామ మాత్రపు ఖర్చులతో విలువైన విద్యను అందించాలని సింగరేణి సంకల్పిస్తుందని ప్రస్తావించారు. సీబీఎస్సీ విద్యను సింగరేణి పాఠశాలలో లాంచనంగా ప్రారంభించి అన్ని పాఠశాలలకు విస్తరించే యోచనలో యాజమాన్యం ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచాన్ని శాసించే దిశగా ఏఐ టెక్నాలజీ వృద్ధి చెందుతున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి పాఠశాలల్లో తీసుకువచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఉద్ఘాటించారు. మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిన బోధనలు అందిస్తున్న ఉపాధ్యాయుల అసౌకర్యాలను గుర్తించి వారికి తగు న్యాయం జరిగే విధంగా సీఎండీ దృష్టికి తీసుకువెళ్లినట్టు వెల్లడించారు. వారికి సింగరేణి సంస్థ అందిస్తున్న సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు.



సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ ఇంటర్ డిగ్రీ పీజీ మహిళా కళాశాలలోని విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని కొనియాడారు. పట్టభద్రులు, అర్హులైన అభ్యర్థులను ఉపాధ్యాయులుగా ఎంచుకొని బోధనలు సాగిస్తున్న సింగరేణి పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ డిజిటల్ ల్యాబ్ లతో పాటు స్వచ్ఛమైన మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యం, ఉచిత భోజనం, ఉచిత యూనిఫాం, ఉచిత పుస్తకాలు అందిస్తూ పచ్చని చెట్లు, వెలుతురు ప్రసరించే తరగతి గదులు విశాలమైన పది ఎకరాల స్థలంలో ప్రకృతి ఒడిలో విద్య బోధన అందించే పాఠశాలలు కేవలం సింగరేణికి మాత్రమే సొంతమని గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## నేడు విద్యుత్ అంతరాయం.

**కోదాడ : జూన్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**

నేడు విద్యుత్ అంతరాయం ఉ.8 గంటల నుండి 10 గంటల వరకు కోదాడ అవుట్డోర్ సబ్స్టేషన్లోని తమ్మర ఇండస్ట్రియల్ ఫీడర్ లకు అత్యవసరంగా మరమ్మతుల కోసం విద్యుత్ లైన్ లకు అల్లుకున్న చెట్లు తొలగించడం కొరకు విద్యుత్ అంతరాయం ఉండును కాబట్టి ఈ ఫీడర్ పరిధిలోని ఖమ్మం క్రాస్ రోడ్ మరియు తమ్మర గ్రామం మరియు ఇండస్ట్రియలకు విద్యుత్ అంతరాయం ఉండును కాబట్టి విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోదాడ టౌన్ ఆపరేషన్ ఏఈ బానోతు నరసింహ నాయక్ ప్రకటనలో తెలిపారు.

## అద్దె భవనాలలో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలలకు తరలించిన అధికారులు..

**వీణవంక ప్రతినిధి, జూన్ 21( తెలంగాణ పత్రిక)**

తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడానికి, ప్రభుత్వపై ఆర్థిక బారాన్ని తగ్గించడానికి వీలుగా, రాష్ట్రంలోని అద్దె భవనాలను నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలలకు తరలించాలని, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలను జారీ చేసింది. జిల్లా కలెక్టర్ల సూచన మేరకు, మండల ఎంపీడీవోలు, ఐసిడిఎస్ సిబ్బంది సహకారంతో అద్దె భవనాలలో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలకు, ప్రభుత్వ సముదాయాలకు సంబంధించిన హాస్టళ్లకు తరలించడం జరిగింది. తరలింపులో భాగంగా వీణవంక మండలంలోని వివిధ గ్రామాలలో అద్దె భవనాలలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోనికి మార్చగా, వీణవంక మండల కేంద్రంలో నాలుగు అంగన్వాడి కేంద్రాలు ఉండగా, అంకుస్ పల్లి అంగన్వాడి కేంద్రం అద్దె భవనం నడుస్తుండగా, ఎంపీడీవో శ్రీధర్,ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి సూచన మేరకు పాత జడ్పీహెచ్ఎస్ ఆవరణలోనికి తరలించారు. వీణవంక 1 అంగన్వాడి కేంద్రం గత రెండు సంవత్సరాలుగా పాత జడ్.పి. హెచ్. ఎస్ పాఠశాల ఆవరణలోనే నడుస్తుంది.వీణవంక 2 అంగన్వాడి కేంద్రం విశ్రాంత ఉద్యోగుల భవనంలో నడుస్తుండగా, ఎంపీడీవో శ్రీధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆదేశాల మేరకు పాత జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలోనికి తరలించారు. అలాగే వీణవంక అంగన్వాడి కేంద్రం ( మినీ సెంటర్ నుండి మెయిన్ సెంటర్ ) ఎస్సీ కాలనీలో అద్దె భవనంలో నడుస్తుండగా, ఎంపీడీవో శ్రీధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆదేశాల మేరకు బీసీ హాస్టల్ ఆవరణకి ఇటీవలే తరలించడం జరిగింది.వీణవంక మండల కేంద్రంలోని 4 అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు, గర్భిణీలకు, ప్రీస్కూల్ పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ, సలహాలు, సూచనలు తెలియజేస్తూ, అంగన్వాడీ కేంద్రాలను అలనా- పాలనా కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ, శుక్రవారం మహాసభ నిర్వహిస్తూ, మహిళలలో ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ, పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ, నిరంతరం సేవలందించడంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నారు.




## మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండండి- యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారండి.

**మత్తుపదార్థాలకు బానిస కాకండి జీవితాలను చిత్తు చేసుకోకండి.**

**-చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు**



**తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, జూన్ 21.**

మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా, శనివారం చందుర్తి మండల కేంద్రం లోని కస్తూర్బా పాఠశాలలో యోగా సెషన్ను చందుర్తి పోలీస్ వారు నిర్వహించారు.డ్రగ్స్ మరియు %చీణూూ% చట్టం యొక్క హానికరమైన ప్రభావాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా అవగాహన కల్పించారు.KHVB పాఠశాలలో యోగ వేడుకల్లో పాల్గొని మత్తుపదార్థాల వలన కలుగు ఆనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా జిల్లా వ్యాప్తంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా శనివారం మాధక ద్రవ్యాల అవగాహన వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులతో యోగ కార్యక్రమంలో పాల్గొని మత్తుపదార్థాల వలన కలుగు ఆనర్థాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి కి శుభాకాంక్షలు తెలిపిన ఆది



**వేములవాడ, జూన్,21, తెలంగాణ పత్రిక.**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేడు బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న ప్రసాదం అందజేసి కండువాతో సన్మానించారు.నేడు మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పట్ల వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యోగ శారీరక, మానసిక ఆరోగ్యానికి దివ్యౌషధం.





**వెల్గటూర్ జూన్ 21(తెలంగాణ పత్రిక)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రతి పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని నిర్వ హించాలని, పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు యోగా ని ఒక దిన చర్యగా అందించాలని ఉద్దేశం తో అన్ని పాఠశాలలో నిర్వహిం చడం జరిగింది. ప్రాథమిక పాఠశా ల పాశిగమా లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుండి సర్టిఫైడ్ యోగ టీచర్ గా శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు గ్రామస్తులకు స్థానిక దేవాలయం ప్రాంగణంలో ఆసనాలను మరియు యోగ ప్రాధాన్యతను వివరిస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి యోగా సంఘం పాత్ర అనే అంశంలో పాఠశాలకు సర్టిఫికెట్ కూడా లభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, రజిత అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, ఆలయ చైర్మన్ బార్పాటి జనార్ధన్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో యోగా గురుజీకి ఘన సన్మానం

**యోగా చేయడం ద్వారా మానసిక ఉల్లాసం ప్రశాంతత కలిగిస్తుంది.**

**అనారోగ్యం బారిన పడకుండా అప్రమత్తం చేస్తుంది.**



**హుజురాబాద్ జూన్ 21 (తెలంగాణ పత్రిక)**

వాసవి క్లబ్ జమ్మికుంట వారు 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా స్థానిక రాధాకృష్ణ కళ్యాణ మండపంలో యోగా సెంటర్ వారు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమానికి హాజరై యోగ గురువులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ..యోగా శరీరాన్ని బాగు చేసుకోవడానికి ఆరోగ్యంగా ఉండటానికి వీలు కల్పిస్తుంది . ఈ జీవిత నైపుణ్యాల ద్వారా నింపబడిన శక్తి శరీరం ఆత్మ తిరిగి నింపడానికి, స్వీకరించడానికి బలంగా మారడానికి అనుమతిస్తుంది. ఇది శరీరానికి శారీరకంగా ఆధ్యాత్మికంగా కోలుకోవడానికి సమయం ఇస్తుంది యోగా చేయడం ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అందువలన మన మానవాళికి యోగా తప్పనిసరి అవసరమని వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అయితు రమేష్, ప్రధానకార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణికుంట రాజు, జడ్ సి సుద్దాల శ్రీనివాస్, జిల్లా ఆఫీసర్స్ గంప సురేందర్, వ్యాంసాని రమేష్ బాబు, రావికంటి నీలకంఠం, మాజీ అధ్యక్షులు, అయిత సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## కాటేపల్లి లో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ...



**తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:**

పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటేపల్లి గ్రామానికి చెందిన అరవింద్ కు 36వేలు రూపాయలు,కాటేపల్లి తండా కు చెందిన బామన్ చోద బాయికి 12వేలు రూపాయలు చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు.నిరుపేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా ఉందని తెలిపారు.నిరుపేద రోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలతో ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు.నియోజకవర్గంలో అనారోగ్యబారిన పడిన వారిపై ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావ్ ప్రత్యేక శ్రద్ధవహించి ఆదుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు చిప్ప మోహన్ , మల్లప్ప పటేల్, మొహిద్దిన్ పటేల్, మొగులా గౌడ్, పర్వయ్య,గంగా గౌడ్,ఇస్మాయిల్ పటేల్,శంకర్, యూసుఫ్ పటేల్,రామ్ చందర్,సంగయ్య,హాజీ,పాండు, బార్యా నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్స్ తాత్కాలిక చైర్మన్ గొడుగు తిరుపతికి ఘన సన్మానం

**ఇల్లంతకుంట జూన్ 21 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన తాత్కాలిక చైర్మన్ గా గొడుగు తిరుపతి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మండల కేంద్రానికి చెందిన ,పలువురు వర్తక వ్యాపారులు ,యువజన నాయకులు ,రాజకీయ పార్టీ నాయకులు ,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోజు చంద్రశేఖర్, అభిలాష్, బండారి రాజు, దేవయ్య,, బొంగొని అనిల్, ముంజ భాస్కర్, అంతటి తిరుపతి, శ్రావణ్, విజయ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



# రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల**

**తెలంగాణ పత్రిక- బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 21 :-**
బోథ్ నియోజకవర్గం లోని సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతుల కోసం అహర్నిశలు ఆలోచిస్తూ జొన్నల కొనుగోలు గత ప్రభుత్వం 8 కుంటలే కొన్న సందర్భంలో నేటి ప్రజా ప్రభుత్వం 14 క్వింటల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా సకాలంలో పంట డబ్బులు అందించి, అదేవిధంగా ప్రతి రైతుకి రైతు భరోసా ద్వారా ఎకరాకు 6వేల చొప్పున పంట సాయాన్ని అందిస్తూ 66 లక్షల రైతుల అకౌంట్లో ఏడు వేల పదికోట్ల డబ్బులు జమచేసి రైతు ల చిరునవ్వే ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి రేవంత్ రెడ్డి కి అదేవిధంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, సీతక్క కి , నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , సీనియర్ నాయకులు , రామయ్ రాము, విజయ్ భాస్కర్ రెడ్డి , గోరే బాయ్, ముండే శ్రీధర్, అమృత్ రావు , రైతులు రామారెడ్డి , ఆశన్న , తదితరులు పాల్గొన్నారు.



## కెజిబివిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**పిల్లల భవిష్యత్తుకు కొరకు తోడ్పాటు అందిస్తా**

**తెలంగాణ పత్రిక- బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 21 :-**



నేరడిగొండ మండల కేంద్రం లో గల కస్తూరిభాగాంధీ పాంశాలలో శనివారం రోజునా సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి రూ. 10 లక్షలతో చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కి ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో వర్షాకాలం సందర్భంగా నీటి వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమే రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని పిల్లల భవిష్యత్తుకు తన తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఉపాధ్యాయులు, విద్యార్థులు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి గా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి,మంత్రులు.**

**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూన్ 21**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగ,వయోవృద్ధుల శాఖ మంత్రి గా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొని మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈనెల 8న మంత్రిగా లక్ష్మణ్ కుమార్,ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే.అర్చకులు, వేద పండితులు మంత్రి అడ్లూరి చాంబర్ లో వేదమంత్రాలతో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ ధర్మపురి ,జగిత్యాల,చొప్పదండి వేములవాడ,పెద్దపల్లి ,రామగుండంతదితర నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ శ్రేణులు నాయకులు, మంత్రి లక్ష్మణ్ కుమార్, అభిమానులు అనుచరులు తరలి రావడంతో సెక్రటేరియట్ మొదటి అంతస్తు ప్రాంగణం పోటెత్తింది. పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని అభిమానుల రద్దీని క్రమబద్ధీకరించారు.ధర్మపురి నియోజకవర్గం నుండి బుగ్గారం, పెగడపల్లి, ధర్మారం, గొల్లపల్లి, ధర్మపురి, వెల్గటూర్ మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించండి.

**టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారిని హేమలత కు వినతి పత్రం.**

**హుజూరాబాద్ జూన్ 21 (తెలంగాణ పత్రిక)**
ప్రైవేట్ విద్యా సంస్థలు చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 100% రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా విద్యాధికారి జారీ చేసిన సర్కులర్ కాపీని, వినతి పత్రాన్ని మండల విద్యాధికారిని హేమలత కు తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) కమిటీ ఆధ్వర్యంలో ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏబూసి సంపత్, లు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న విలేకరుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ కల్పించాలని జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి వెంటనే సర్కులర్ జారీ చేశారని తెలిపారు. జిల్లా అధికారి జారీ చేసిన సర్కులర్ ను జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక సంవత్సరాలుగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎంతో కృషి చేస్తున్న జర్నలిస్టులకు విద్యాశాఖ జారిచేసిన సర్కులర్ ఎంతో దోహదపడుతుందని ప్రతి పాఠశాలలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ వంద శాతం రాయితీ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటుగా మార్చుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ నందు యోగా తరగతులు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 21 (తెలంగాణ పత్రిక)**
యోగా ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆనందమయమైన జీవితానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటుగా చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ నందు యోగా తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందని,వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో బాగంగా ఉండడం మనకు దక్కిన గొప్ప గౌరవం అని,ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రత్యేక గుర్తింపును ఇచ్చాయని అన్నారు.చేసే పనిపై శ్రద్ధ పెరుగుటకు,మానసిక ప్రశాంత కొరకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఎప్పుడూ పని ఒత్తిడిలో ఉండే వారికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని,ప్రతి ఒక్కరూ యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు.చిన్న పిల్లలకు డబ్బును కాకుండా యోగాను అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు.ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు,సిబ్బందితో యోగాసనాలు,ధ్యానం,శ్వాస పైన ధ్యాస, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము తదితర ఆసనాలపై వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయడం జరిగితుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూన్ 26 మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని,రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువత చెడు మార్గంలో మరలకుండా చైతన్యం చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు కొత్తగూడెం సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులు,ఆర్ఐలు,ఏఆర్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.






## నూతనంగా బాధ్యతలు తీసుకున్న మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 21**





తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ రోజు డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ. అలాగే కార్మిక ,ఉపాధికల్పన,గనుల శాఖ మంత్రిగా వివేక్ వెంకటస్వామి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు..

**మల్లాపూర్ జూన్ 21 (తెలంగాణ పత్రిక)**



మల్లాపూర్ మండలం లోని వెంకటరావుపేట గ్రామం లో మానసిక ప్రశాంతతకు, శారీరక ఉల్లాసానికి, మంచి ఆరోగ్యానికి యోగా.. దివ్య ఔషధం మాదిరిగా పనిచేస్తుందని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. శనివారం ఉదయం 7:30 గంటలకు జిల్ల పరి షత్ ఉన్నత పాఠశాల లో పిల్లలతో స్వయంగా యోగా ఆసనాలు వేసి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ.. యోగా అనేది ఆరోగ్యానికి ఒక క్రమశిక్షణాయుతమైన దినచర్య అని అన్నారు. మన దేశంలో ఆరంభమై..ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని తెలిపారు. మహిళలు సైతం ప్రత్యేక శ్రద్ధతో యోగా తరగతులు నిర్వహిస్తుండడాన్ని అభినం దించారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న లక్ష్మణ్ కుమార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మానాల మోహన్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 21:**



ఈ రోజు హైదరాబాద్ సెక్రటేరియట్ లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి సన్మానించిన రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి.ఈ సందర్భంగా నూతనంగా మంత్రిగా బాధ్యతలు తీసుకుంటున్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## రక్తదానం చేసి మరో ప్రాణం నిలిపిన జగిత్యాల కోరమండల్ ఎరువుల కంపెనీ అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ సురేష్

**జగిత్యాల రూరల్ (తెలంగాణ దినపత్రిక) జూన్ 21**



రక్తదానం చేస్తే.. ఒక ప్రాణాన్ని నిలిపినట్టే భావించాలి. ఈ రోజుల్లో సరైన సమయానికి రక్తం దొరక్క కొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. జగిత్యాల్ రూరల్ మండలం కన్నాపూర్ గ్రామం కి చెందిన కొమ్ము సురేందర్ అనే రైతు అనారోగ్యంకి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ అస్సిటెంట్ సేల్స్ మేనేజర్ సురేష్ వెంటనే అతనికి రక్తదానం చేశాడు. సురేష్ మాట్లాడుతూ రక్తదానం చేసి సాటి మనుషులను రక్షించుకుందాం అని ఆయన పేర్కొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 21**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాల్గొని ఇతరులతో కలిసి యోగా ఆసనాలు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల అధికారులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



# జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 21) ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి మారుపేరు, సామాజిక న్యాయానికి నిలువెత్తు సాక్ష్యం, విద్యారంగంలో మార్గదర్శి అయిన ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన ఎంతో కృషి చేశారని వారి సేవలను ఈ సందర్భంగా నామ స్మరించుకున్నారు. ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించి, నాడు కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ, అచంచల సంకల్పంతో ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము అని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతాలతో ప్రాణం పోసిన జయశంకర్ ఉద్యమ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆచార్యుడిగా, ఆలోచనాత్మక నేతగా, సంఘ సేవాకుడిగా ప్రజల మనసులో నిలిచిపోయారని అని ఆయన కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలని బహుజన వర్గాల అభ్యుదయానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి ఆయన స్ఫూర్తి అంటూ నామ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో శాంతియుతంగా, ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా ఆయన పోరాటం చేశారని గుర్తుచేశారు.

# ముత్యంపేటలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ



మల్లాపూర్:జూన్21 (తెలంగాణ పత్రిక) మండలంలోని ముత్యంపేటలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి భూమి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఎవరికి కూడ ఎలాంటి రూపాయలు ఇవ్వవద్దని అన్నారు.ఎవరైనా అధికారుల పేరు కానీ, నాయకుల పేరు కాని చెప్పి డబ్బులు అడిగితే నేరుగా నాకు ఫోన్ చేయండి అని జలపతి రెడ్డి అన్నాడు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అల్లూరి మహేష్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ వాకిటి భూమారెడ్డి,అల్లూరి శ్రీనివాస్ రెడ్డి,కొముల రాజారెడ్డి,బొల్లం రఘువర్ధన్,ముసుకు శ్రీనివాస్ రెడ్డి,తేలు సాయికుమార్,బొల్లం పవన్,సుద్దాల ఆశన్న,వాకిటి వెంకటరెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ గారి వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు,మారబోయిన రవి యాదవ్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 21, (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, గారి వర్ధంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (మస్జిద్ బండ్) ప్రాంగణంలో జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతానికి పునాది వేసిన జయశంకర్ గారి కృషిని స్మరించుకోవడం జయశంకర్ గారి ఆదర్శాలు తెలంగాణ యువతకు మార్గదర్శకం అని అన్నారు, ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి వేడుకలకు ఉద్యమకారులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు కే ఎన్ రాములు, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, చర్య, గంగాధర్ గౌడ్, సుమన్, జమ్మయ్య, శ్రీకాంత్ యాదవ్, మల్లేష్, బస్వారాజ్, డాక్టర్ రవికుమార్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి ముదిరాజ్, నవీన్ గౌడ్, రాజు గౌడ్, మున్నా, శంకర్, శ్రీనివాస్, రామ దేవి, స్వరూప, శశికళ, ఆశ మారాజు, దివ్య, నిరూప, సునంద, శివాజీ, సురేష్ యాదవ్, మహేష్, ప్రవీణ్, రాకేష్ ,లడ్డు, శ్రీశైలం యాదవ్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

# పదిరోజుల్లో గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**- గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 21 (తెలంగాణ పత్రిక):జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు 10 రోజుల్లో గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గృహ నిర్మాణ శాఖ అధికారులు మరియు ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో గ్రౌండింగ్ అయిన వాటి స్టేటస్ అడుగుతూ ఇంకను నిర్మాణం మొదలు పెట్టని వారితో మాట్లాడి ఇంటి నిర్మాణం కోసం సుముఖంగా ఉన్నారా? ఎందుకు ఆలస్యం? చేస్తున్నారని విచారించి ఆర్థిక స్తోమత వల్ల అయితే నోట్ చేసుకుని ఎంపీడీవోతో సమావేశ పరచాలని సుముఖంగా లేని వారికి ఇందిరమ్మ కమిటి మరియు అధికారుల సమక్షం లో లెటర్ రాసి వారితో ఇల్లు వద్దు అన్నట్లు సంతకం తీసుకోవాలని తెలిపారు. ఫేస్- 2 లో శాంక్షన్ ఐన ఇందిరమ్మ ఇళ్లు సోమవారం నుండి 10 రోజుల్లో నిర్మాణం స్టార్ట్ చెయ్యాలని గ్రామాల వారిగా లిస్ట్ దగ్గర పెట్టుకుని పంచాయతీ కార్యదర్శి లతో కలిసి ప్రతి ఒక్క లబ్ధిదారులు మార్కింగ్, ముగ్గుపోసేలా పని చెయ్యాలి. గ్రౌండింగ్ అయ్యేంత వరకు ఫీల్డ్ లెవెల్ లో చురుకుగా పనిచేయాలి. లబ్ధిదారులతో పని చేయించే బాధ్యత మీదే. ఉచిత ఇసుక కు సంబంధించి ఆయా మండల తహసిల్దార్ లు టోకెన్లు అందజేస్తారన్నారు. పేమెంట్ ప్రక్రియలలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి నమ్మకం కల్పించాలని వివిధ స్థాయిలో నిర్మాణం పూర్తి చేసి పేమెంట్ వచ్చిన వారి వద్దకు తీసుకెళ్లి లబ్ధిదారులకు నమ్మకం కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులకు అందివ్వాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి




తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి దామోదర్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగా నిర్వహించగలం







**- ఆర్ట్ అఫ్ లివింగ్ ఫౌండేషన్ సభ్యులు శ్రీమతి ప్రతిమ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ. ఎస్ మహేందర్**

వెల్దుర్తిమండలం, జూన్, 21 (తెలంగాణ పత్రిక):ఈ సందర్భం గా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చుని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు,సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి. ప్రసన్న కుమార్ ఎఆర్ డియస్పి రంగా నాయక్ ఎస్బి ఇన్స్పెక్టర్. సందీప్ రెడ్డి డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ ఆర్ఐ లు శ్రీరామ కృష్ణ శైలందర్ ఎసై లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలకు పరిహారం అందిస్తాం...

**- రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారం పై నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి , జూన్ 21 ( తెలంగాణ పత్రిక) సింగరేణి గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూములు కోల్పోతున్న అర్హులైన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లింపు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామ పంచాయతీ భవనం వద్ద నిర్వహించిన సింగరేణి మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా చెల్లింపు పై నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రామగిరి మండలం సుందిళ్ళ గ్రామంలో సింగరేణి ఆర్జి 1 మైనింగ్ లీజు క్రింద 269 ఎకరాలలో సర్వే చేయడం జరిగిందని, ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ భూములు సింగరేణి లీజు భూముల ఉన్నాయని, ఒక్కో సర్వే నెంబర్ లో ఉన్న భూమి పై 4, 5 రైతులు యాజమాన్య హక్కు క్లెయిమ్ చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి పట్టాలు అధికారికంగా లేనప్పటికీ కబ్జాలో ఉన్న ప్రజలు నష్టపోతారని ఉద్దేశంతో మానవతా దృక్పథంతో ఎకరానికి 6 లక్షల 50 వేల రూపాయల పరిహారం అందించేందుకు సింగరేణి సంస్థను ఒప్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరిహారం అర్హులైన వారికి మాత్రమే చేరే విధంగా జాబితా రూపొందించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నామన్నారు.గ్రామ సభలో ప్రజల సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే సింగరేణి మైనింగ్ లీజ్ పరిహారం చెల్లించడం జరుగుతుందని, జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాల సమస్యలు ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎవరి కబ్జాలో భూమి ఉందో పరిశీలించి ప్రజల నుంచి వివరాలు సేకరించి ఎక్స్ గ్రేషియా చెల్లింపు జరుగుతుందన్నారు.రెవెన్యూ, సింగరేణి అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం ప్రకారం భూ హక్కులను గ్రామ సభలో చదివి వినిపించామని, దీని పై ఉన్న అభ్యంతరాలను తెలియజేయాలన్నారు.ప్రతి సర్వే నెంబర్ పరిధిలో ఎంత భూమి



ఉంది, ఎవరి ఆధీనంలో ఉందో పరిశీలించి పరిహారం అందిస్తామని, వివాదరహిత భూములకు వారం రోజులలో పరిహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జి. యం.ఆర్. జి.1 లలిత్ కుమార్,తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్న లేకున్నా ప్రజాసేవే తన ధ్యేయం

# మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



నర్సంపేట జూన్ 21 తెలంగాణ పత్రిక అధికారం ఉండి ప్రజా ప్రతినిధి అయ్యి కూడా తన స్వార్థం ఎంచుకునే ఈ రోజుల్లో.పదవి లేకున్నా జనం కోసమే మనసేవ అనే నినాదంతో ముందుకెళ్తున్న మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం.1వ వార్డు 2వ వార్డ్ పరిధిలోని సీసీ రోడ్డు,సైడ్ డ్రైనేజ్ పరిశుభ్రత నల్ల పైప్ లైన్ లీకేజ్ పనుల మరమ్మతులు చేయించిన మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ..గత కొన్ని రోజులుగా 2వ వార్డు లోని సర్గు సాగర్ ఇంటి గల్లీలో నల్లా నీరు రావడం లేదు అని మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి తెలియజేయగా..వెంటనే స్పందించి మున్సిపల్ ఏఈ కి తెలియపరచగానే వారు మున్సిపల్ సిబ్బందిని పంపించి నల్ల పైపులైన్ మరమతులు చేసి పలిగిపోయిన నల్ల పైపులను తొలగించి కొత్త పైపులను వేసి మంచినీరు అందించడం జరిగినది.. అదేవిధంగా గత కొన్ని నెలలుగా కొన్ని గల్లీలు సిసి రోడ్లకు సైడ్ డ్రైనేజీ ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగే %డ% మురికి కాలువలు తీయకుండా వదిలేయడంతో దుర్వాసనతో అపరిశుభ్రత వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ..కమిషనర్ మరియు సానిటైజేషన్ ఇన్స్పెక్టర్ కి తెలియజేయగా వారు మున్సిపల్ సిబ్బంది పంపించగా..గుంపెల్లి మునీశ్వర్ ఇంటి నుండి సోషల్ వెల్ఫేర్ స్కూల్ వరకు..వల్లబ్ నగర్ పోచమ్మ గుడి నుండి సోషల్ వెల్ఫేర్ స్కూల్ వరకు ..పోచమ్మ గుడి నుండి కొర్రె సాంబరాజు ఇంటి వరకు..బయ్య శ్యామ్ ఇంటి నుండి మొహమ్మద్ ఆశ్వక్ ఇంటి వరకూ...రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చి ముక్కలను తొలగించి.. డ్రైనేజ్ కాలువలు శుభ్రం చేయించిన మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ..రానున్నది వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తగా ప్రతి గల్లీ బ్లీచింగ్ పౌడర్ చల్లించి , దోమల నివారణకై ఫాగింగ్ కొట్టించాలని మున్సిపల్ కమిషనర్ ని శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ కానీ కోరుతున్నాము...అదేవిధంగా మార్కండేయనగర్ కాలనీలో కూడా పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రత వల్ల ప్రజలకు ఇబ్బందికరంగా



ఉన్నందున మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది చేత గ్యాంగ్ వార్ పెట్టించి నాలుగైదు రోజుల్లో గల్లీలన్నీ శుభ్రం చేయించాలని వేడుకుంటున్నాను.మీ..1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం..

## బద్ది పాపారావు కుటుంబానికి ఆర్థిక సహాయం



**- వాడబలిజ జిల్లా అధికార ప్రతినిధి కళల రాంబాబు**

మంగపేట,జూన్,21(తెలంగాణ పత్రిక)ములుగు జిల్లా మంగపేట మండలం పోదుమూరు గ్రామ నివాసి బద్ది సమ్మయ్య కుమారుడు మా తోటి ఇసుక క్వారీ కార్మికుడు బద్ది పాపారావు తొమ్మిది రోజుల ముందు మృతి చెందాగా దశ దిన కర్మలకు వారి కుటుంబానికి దాతల సహకారాలతో యాభై కెజిల బియ్యం 1000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది పాపారావుకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు అబ్బాయి 10 సంవత్సరాలు అమ్మాయికి 8 సంవత్సరాలు ఆ చిన్న పిల్లలు వారి పిల్లల చదువులకొరకు ఎవరైనా దాతలు స్వచ్చందగ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయగలరని కోరుకుంటున్నాం వారి పిల్లలకు సహాయం చేసినవారం అవుతారు ఈ కార్యక్రమం లో గుగ్గిళ్ల సురేష్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి లంజపెల్లి సారయ్య లంజపెల్లి ఆదినారాయణ ఎర్రవుల కృష్ణ ఎట్ల పెద్ద లక్ష్మణు ఎట్ల అశోక్ ఎర్రవుల నర్సింహా బద్ది సంతోష్ బద్ది రఘుబాబు పాల్గొన్నారు.

## ఇందూరు యువత ఆధ్వర్యంలో 26వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 21 నిజామాబాద్ నగరంలోని ఆరోగ్య రక్ష కేంద్రంలో ఈ నెల 26వ తేదిన ఆరోగ్య రక్ష మరియు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో యోగా పై మరింత అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆరోగ్యరక్ష నిర్వహుకురాలు డా.ఐశ్వర్య మాట్లాడుతూ... యోగా సాధనతో మానసిక,శారిరక సమస్యలను పూర్తిగా అధిగమించవచ్చన్నారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందూరు యువత అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు కార్యదర్శి వాలా బాలకిషన్ మరియు సూజాత రెడ్డి,మద్ది గంగాధర్,డాన్స్ మాస్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## టియుఎఫ్ ఆధ్వర్యంలో ప్రో.జయశంకర్ వర్ధంతి

మంగపేట,జూన్,21(తెలంగాణ పత్రిక) మండలంలో శనివారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం ములుగు జిల్లా అధ్యక్షులు మురారి బిక్షపతి సూచనల మేరకు తెలంగాణ సిద్ధాంత కర్త ప్రో జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి దాత వర్ధంతి సందర్భంగా మంగపేట మండల



ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గాదె శ్రీనివాస చారి పిలుపుమేరకు తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో సమీకృతమై జయశంకర్ జీవితం రాష్ట్ర సాధన కొరకు వీరి నిర్దేశికత్వం అకుంఠిత దీక్షపై గల జ్ఞాపకాలను పునచ్చరణ చేసుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరు దిశగా రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు ఇట్టి బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు తెలంగాణ తల్లి విగ్రహ పునరుద్ధరణ కొరకు 12 సంవత్సరాల క్రితం దురదృష్టవత్తు శిథిలమైన, అమరవీరుల స్థూపం పునర్నిర్మాణము కొరకు తగు పునరాలోచన చేసి సోమవారం మండల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో ఉద్యమకారులంతా తప్పనిసరిగా హాజరై తమ అమూల్యమైన సలహాలు సంప్రదింపులు సహాయం కొరకు విచ్చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ ఉద్యమ నాయకులు, పప్పు వెంకట్ రెడ్డి చిలకమర్రి రాజేందర్ జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు ఎస్.కె కుర్బాన్ అలీ ఈదునూరి రవీందర్ చీకుర్తి సుధాకర్ గుడిసేవ నాగేశ్వరరావు బీసు సాంబయ్య మలికంటి శంకర్ కుంట ఏడుకొండలు సయ్యద్ హుస్సేన్ కర్రీ శ్రీనివాస్ కౌసర్ పాష కొమరగిరి కేశవరావు గూడ వాసుదేవ మూర్తి కాటూరి సుగుణ గుండు సరోజన ఎక్కడి పద్మ లోడే కృష్ణ పూజారి శ్రీనివాస్ ఎస్. కె యాకూబ్ పాషా లోడంగి లింగయ్య ఎండి జపార్ పిల్లలమర్రి వేణు ఎండి నిజాం లోడంగి మురళి కూకట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కేటీఆర్ పై గజ్జల కాంతం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- హీరోయిన్ తో కేటీఆర్ కు అక్రమ సంబంధం అంటగట్టడం ఎంతవరకు నీకు సమంజసం.**
**- నీ పార్టీలో తల్లి లాంటి మహిళ నేతలు ఉన్నారని మర్చిపోయావా.**
**- ఆధారాలు ఉంటే బేషరత్ గా నిరూపించు.. లేకుంటే ముక్కు నేలకు రాయి.**
**- ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు మానుకో కాంతం లేకుంటే నీ అంతు చూస్తాం.**
**- వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రెస్ మీట్.**

వేములవాడ, జూన్,21, తెలంగాణ పత్రిక.తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ నేత గజ్జల



కాంతం చేసిన అనుచిత వ్యాఖ్యలను వేములవాడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత, యువతకు రోల్ మోడల్ మాజీ మంత్రి కేటీఆర్ కు హీరోయిన్ తో అక్రమ సంబంధం అంటగట్టడం ఎంతవరకు నీకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయో మీడియా ముందు చూపించు.లేకుంటే ముక్కు నేలకు రాసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా నీ పార్టీలో కూడా తల్లిలాంటి మహిళ నేతలు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోయావా కాంతం అంటూ ఏద్దేవా చేశారు. గతంలో కొండ సురేఖ కూడా హీరోయిన్ తో అక్రమ సంబంధం అంటగట్టి యావత్ సినీ పరిశ్రమను అవమానపరిచిందని గుర్తు చేశారు. మరోసారి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే రాబోయే రోజుల్లో నీ అంతు చూస్తామంటూ వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, సిరిగిరి చందు, తంపుల సుమన్, పండుగ తిరుపతి, మల్లారం తిరుపతి, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శారీరక మానసిన ఆరోగ్యానికి యోగ ఎంతో దోహదపడుతుంది







జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్లి నిత్య జీవితంలో ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది యోగ వ్యాయామం అలవర్చుకోవాలిలిజిల్లా ఎఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్లో యోగ దినోత్సవం యోగ శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని, రోగాలు నయమవుతాయని కొమరం భీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటి అన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏఆర్ పోలీస్ హెడ్ కోటర్స్ నందు ప్రపంచ యోగ దినోత్సవం ను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని, యోగాసనాలు వేశారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ....ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బంది కి యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రకృతి సిద్ధమైన శక్తిని అందిస్తు%శీ%దని, ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొనియోగా అనేది, మన నడక దినచర్యలో భాగం కావాలని, మన పోలీసుల ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. 2015వ సంవత్సరం జూన్21వ తేదీన మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా యోగాడేగా జరుపుకున్నాము. భారతీయ సంస్కృతిలో యోగా చాలా ప్రత్యేకమైనది. దీనిని పతంజలి చక్కగా వివరించారు. ఆచారంలో మనిషి విశిష్టమైన సాధన చేయడానికి యోగా ప్రాముఖ్యత చాలా ఉంటుంది. చక్కటి యోగా సాధన ఉంటే, మనిషి తన ఆరోగ్యాన్ని కాపాడుకోగలము. ఇంకా మనో నియంత్రణకు మూలమైన ప్రాణాయమం యోగాలో తెలిపింది%ొ% మన పోలీస్ డ్యూటీస్ లో ఒత్తిడిని తగ్గించటానికి యోగ చాలా ఉపయోగపడుతుందని అన్నారు.రోజు వారిగా వ్యాయామం, యోగ చేయడం తో ఒత్తిడిని తగ్గిస్తుంది.ధ్యానం, శ్వాస సాధనాల వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుందిఆత్మవిశ్వాసం మరియు దృఢ నిశ్చయం పెరుగుతాయి. యోగా వల్ల మనపై మనకు విశ్వాసం కలుగజేస్తుంది. యోగా చేయడం వల్ల దేహానికే కాకుండా మనసును కూడా శుద్ధి చేస్తుంది. శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం కావున పోలీస్ అధికారులు సిబ్బంది వ్యాయామం యోగ లాంటిది నిత్యజీవితంలో అలవాటుగా మార్చుకోవాలి అని అన్నారు. అదేవిధంగా జిల్లాలో కార్ సబ్ డివిజన్ సబ్ జైల్ సూపర్డెంట్ ప్రేమ్ కుమార్ ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ దుర్గ మహేశ్వర్ లు యోగా దేను ఘనంగా నిర్వహించి విద్యార్థి ఆసనాలను చేయించారు ప్రత్యేకంగా రెబ్బెనలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులు వేసిన యోగాసనాలు తో పాటు ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్ వేసిన శీర్షాసనం జిల్లాలోని చర్చానీయం అయింది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, డి.సి.ఆర్బి డి.ఎస్.పి విష్ణుమూర్తి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొండా దంపతులపై భారీ కుట్రలు...

**-కొండా దంపతులపై తప్పుడు ప్రచారాలను మానుకోకపోతే బీసీ సమాజమంతా ఏకమై ఉద్యమిస్తుంది**
**- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్, 21 (తెలంగాణ పత్రిక): తెలంగాణ కాంగ్రెస్ మహిళా ఫైర్ బ్రాండ్..బహుజనుల ముద్దుబిడ్డ..పేద ప్రజల గుండె చప్పుడు..నిత్యం ప్రజా సేవే లక్ష్యంగా రోజుకు 18 గంటలు పనిచేసే నిస్వార్థ సేవకురాలు.. ఓరుగల్లు నాయకురాలు..రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ దంపతులపై భారీ కుట్రలు జరుగుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పచ్చదండు ముఠాకు చెందిన కొందరు పార్టీలు మారిన రాజకీయ బ్రోకర్లు..అగ్రవర్ణాలపై కొండా మురళీ చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేక కుట్రలు చేస్తూ..పన్నాగాలు పన్నుతున్నారని, కొండా దంపతులు బీసీల పక్షపాతిగా..నిరుపేద ప్రజలకు అండదండలుగా ఉండడాన్ని జీర్ణించుకోలేకే ఈ కుట్రలకు తెరలేపినట్లు మహేందర్ గౌడ్ తెలిపారు. మంత్రి కొండా సురేఖకు ప్రాధాన్యత లేని మంత్రి శాఖను కేటాయించి..తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రాధాన్యత ఉన్న మంత్రి శాఖలను అగ్రవర్ణాలకు



కేటాయిస్తే..ప్రాధాన్యత లేని మంత్రి పోస్టులో ఉండి కూడా కొండా సురేఖ నిత్యం ప్రజలతో మమేకమవుతూ..వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ..కాంగ్రెస్ పార్టీ పటిష్టతను పెంచుతూ..ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. బీసీ మహిళా మంత్రిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటుంటే..ఓర్వలేని అగ్ర కులస్తులు మంత్రి పదవి పోతుందంటూ, ఫెయిల్ అయిందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ మహిళా మంత్రిపై అగ్రవర్ణాల కుట్రలను సహించబోమని, కొండా దంపతులపై తప్పుడు ప్రచారాలను మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సమాజమంతా ఏకమై ఉద్యమిస్తుందని మహేందర్ గౌడ్ హెచ్చరించారు. అలాగే ఓరుగల్లులో దమ్మున్న నాయకుడిగా..మాస్ లీడర్ గా గుర్తింపు పొందిన కొండా మురళీ ఇటీవల ఒక కార్యక్రమానికి హాజరైన సందర్భంలో పోలీసులు ఎస్కార్ట్ ఇస్తే అగ్రవర్ణాల వారు కుట్రలు పన్ని..తప్పుడు ప్రచారాలు చేస్తూ..ఎస్కార్ట్ ఇచ్చిన పోలీసులకు మెమోలు జారీ చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అగ్రవర్ణాల వారు కొండా దంపతులపై విష ప్రచారాన్ని మానుకోవాలన్నారు.

# యోగాతో ఆయుషు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు

**- యువత వ్యసనాలకు బానిస కావద్దు.**
**కలెక్టర్ దివాకర టిఎస్**

ఏటూరునాగారం(ములుగు)జూన్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన వారి ఆయుష పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకొని డి బ్ల్యూ సి డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో అదనం కలెక్టర్ మహేందర్ జి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి గోపాల్ రావు తో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక, శారీరక, ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచించారు. యువతీ యువకులు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ఆరోగ్యం కోసం యోగా చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు దరి చేరకుండానే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. అనంతరం యోగ ఆసనాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీ గురు శివ కృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ లు పాల్గొన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలఏటూరునాగారంలో




ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏటూరు నాగారం నందు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారి ఆదేశాల మేరకు తేదీ. 21-06-2025 న ప్రపంచ యోగ దినోత్సవంను పురస్కరించుకొని కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రిన్సిపాల్ రేణుక ప్రసంగిస్తూ శారీరక, మానసిక దృఢత్వానికి యోగ ఎంతో మేలుచేస్తుందనిపేర్కొన్నారు.అనంతరం ఎన్ ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచ యోగ దినోత్సవంను జరుపుకోవాలని గుర్తించి పేర్కొనడంతో ప్రాచీన భారతీయ వైద్య




ఆరోగ్య విధానాలనుగుర్తించినట్టైందని, అలాగే యోగాతో ఆరోగ్యమైన మానవ సమాజమును నిర్మించగలిగితే తద్వారా ఆరోగ్యమైన ప్రపంచం మరియు ప్రపంచశాంతి చేకూరుతాయని, ప్రపంచ శాంతి సంస్థ గుర్తించిందని పేర్కొన్నారు. కావున ప్రపంచ ప్రజలందరూ యోగాను అలవాటుగా చేసుకోవడం ద్వారాఅదిసాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని యోగాసనాలు, ధ్యానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఏఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, భాస్కర్, క్రాంతి, సృజన, సుమలత, భావన, విజయలక్ష్మి, శేఖర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్తులు,అంతస్థుల కంటే విలువైనది 'విద్య' ఎంపిడిఒ జయశీల



### - చంద్ర ఎడ్యూకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్స్ కు సన్మానం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక జూన్,21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్ర ఎడ్యూకేషన్ సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు,పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సన్మానం చేసి బహుమతులు ప్రధానం చేసారు, ట్రస్ట్ చైర్మన్ సి రామరాజు, మాట్లాడుతూ విద్యా దానం మహా దానం అని గ్రామీణ పాఠశాలలో విద్యార్థులను పై చదువుల్లో రాణించడం కోసం ప్రోత్సాహించడంలో చంద్ర ఎడ్యూకేషన్ ట్రస్ట్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపిడిఓ జయశీల, మాట్లాడుతూ విలాసాగర్ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించడం,మరియు మండల టాపర్ గా ఈ పాఠశాల నుండే రావడం ఈ స్కూల్ ఉపాధ్యాయుల కృషికి నిదర్శనం, సమాజంలో భూమి,భవనాలు,బంగారు ఆభరణాలు,విలువైన వస్తువుల కన్నా విద్య చాలా గొప్పదని ప్రతి విద్యార్థి విద్యనే ఆయుధంగా అనేక విజయాలు సాధించాలని అన్నారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, ట్రస్ట్ చైర్మన్ సి రామరాజు–లక్ష్మి దంపతులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, సీనియర్ టీచర్ వెంకటహనుమాన్, మోహనకృష్ణ, లక్ష్మయ్య,శోభారాణి, మధు సురేందర్ రెడ్డి, ప్రకాష్,శ్రీనివాస్,శమంతకమని, స్వర్ణలత, క్లస్టర్ సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు



# మల్లూరు నరసింహుని సన్నిధిలో సినీ ప్రముఖులు




మంగపేట,జూన్,21 (తెలంగాణ పత్రిక) మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం తెలంగాణ లో రెండవ యాదగిరిగుట్ట గా పిలుచుకునే శ్రీ హేమచల మల్లూరు శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని సిని నిర్మాత బెల్లంకొండ సురేష్ పద్మ సాయి శ్రీనివాస్ సాయి గణేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ముందుగా అలయ అర్చకులు వారికీ స్వాగతం పలికారు తరువాత గర్భ గుడిలో స్వామి వారి అభిషేకంలో పాల్గొన్నారు అనంతరం అర్చకులు స్వామివారి విశిష్టత దైత అమ్మవారు చింతామణి జలపాతం గురించి వివరించి ఆశీర్వాచనం చేసి శేషావస్త్రాలు తీర్థప్రసాదాలు బెల్లంకొండ కుటుంబానికి అందచేసారు వీరి వెంట అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సే నో టు డ్రగ్స్ యెస్ టు లైఫ్

### - ఎస్.ఐ. టి వి అర్ సూరి

మంగపేట,జూన్ 21 (తెలంగాణ పత్రిక) మంగపేట మండలంలో ఎస్.ఐ. టి వి అర్ సూరి ఆధ్వర్యంలో డ్రగ్ ఎవేర్నెస్ వీక్ లో భాగంగా శనివారం రోజు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో



విద్యార్థులతో డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది.మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడీ వ్యవస్థ పై పని చేసి శరీర అవయవాలతో పాటు మెదడు పై ప్రభావం చూపిస్తాయని దాని వల్ల జరిగే నష్టాలు గురించి వివరించడం జరిగింది.ఎండిపిఎస్ ఆక్ట్ 1985 ప్రకారం డ్రగ్స్ కలిగి వుండడం, తినడం, అమ్మడం నేరం. డ్రగ్స్ గురించి కానీ, వాడుతున్న వారి వివరాలు కానీ పోలీసు వారికి తెలియజేస్తే మంచి రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందని మరియు డ్రగ్స్ పై ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# యోగతోనే సాధ్యం...సంపూర్ణ ఆరోగ్యం.!



### - సిద్దిపేట జిల్లాలో ఘనంగా యోగా దినోత్సవం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 21 (తెలంగాణ పత్రిక):అంతర్జాతీయ యోగా దినోత్సవం సిద్దిపేట జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని విద్య సంస్థల్లో... పోలీస్ కమిషనరేట్ పరిధిలో అనేకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తోపాటు జిల్లాలోని ఆయా శాఖలో పనిచేస్తున్న అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం.. మానసిక వికాసం పెంపొందించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**అక్కన్నపేట...**

అక్కన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో బాగంగా పాఠశాల మండల విద్యాధికారి రంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ చేయడం వల్ల మానసిక ఉల్లాసం పెరుగుతుందని మనసే శారీరకంగా ఉత్సాహంగా ఉండడానికి ప్రయత్నం చేయడానికి యోగ జీవితంలో ఒక భాగం కావాలని అన్నారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయురాలు సంధ్యారాణి ,ఉపాధ్యాయులు కనుకయ్య లక్ష్మన్ రాజేంద్ర ప్రసాద్ చిత్తరంజన్ రవికుమార్ . రాజేందర్ రెడ్డి . జగ్మాల్ అంభిక . సరిరాం మరియు లక్ష్మికాంతరావు సంజీవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

**గజ్వేల్....**

గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షులు సదానంద గౌడ్ ఆధ్వర్యంలో ఈ పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సదానంద గౌడ్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి అయిన యోగా ప్రతి మనిషి జీవితంలో ప్రతి రోజు భాగంగా అవ్వాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, శారీరకంగా దృఢంగా, మానసికంగా ఉండడం కోసం యోగా చేయాలనీ పిలుపునిచ్చారు. కుకునూర్ పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన కుకునూర్ పల్లి బిజెపి మండల పార్టీ సీనియర్ నాయకులు, ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షులు పాపగౌని సదానంద్ గౌడ్, జిల్లా నాయకులు గౌరారం కృష్ణ, కుకునూర్ పల్లి విహెచ్పి మండల అధ్యక్షులు నందమూరి కిషోర్ శర్మ, ఆధ్వర్యంలో ఎంఈఓ బచ్చలి సత్తయ్య లతో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొని యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ యోగా మన పూర్వీకులు మనకు అందించడం గొప్ప వరమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే మన



పెద్దల మాట అది యోగా చేయడం వల్ల ప్రాప్తిస్తుందన్నారు. ఈ విషయం జీవిత సత్యం అనేది ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. చిన్నప్పటినుండే పిల్లలకు యోగా చేయడం నేర్పించడం ద్వారా వారు అన్ని రంగాలలో ముందు ఉంటూ, గొప్ప విజయాలు సాధిస్తారన్నారు. భారతీయ పునర్వైభవం తీసుకురాగలం హెల్దీ ఇండియా గా మార్చగలం, అలాగే మహర్షి పతంజలి భారత దేశానికి అందించిన యోగ శాస్త్రం అందించారన్నారు. దానిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితినీ ఒప్పించి 2015 నుండి భారత దేశాన్ని విశ్వ గురువు గా ఉంచాలనే అకుంఠిత దీక్ష తో ప్రపంచానికి మార్గదర్శి గా భారత దేశం ఉంటుందని 183 దేశాలలో అంతర్జాతీయ యోగా డే నీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కుకునూర్ పల్లి మండల కేంద్రం పాఠశాలలో యోగాసనాలు వేయడం జరిగిందన్నారు. అనంతరం కుకునూర్ పల్లి ప్రభుత్వ పిహెచ్సి లో కుకునూర్ పల్లి సీనియర్ నాయకులు గౌరారం కృష్ణ, దొంతి సత్తయ్య, డాక్టర్ అఖిల హాస్పిటల్ సిబ్బంది తో కలిసి అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి అని ప్రధాన మంత్రి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పిలుపు మేరకు ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు చందు, నర్సింలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కొండపాక....**

కొండపాక మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా వేడుకలు ఘనంగా జరిగాయి. పలు పాఠశాలల్లో జరిగిన యోగా వేడుకల్లో కొండపాక ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకు మించిన ఔషదం మరొకటి లేదని, యోగా వల్ల మనసుపై అదుపు సాధించే మేధా శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని మర్పడగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూడా యోగా వేడుకలు ఘనంగా జరిగాయి. కొండపాక ప్రభుత్వ బాలుర పాఠశాలలో పీడీ నర్రా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ ఇచ్చి యోగాసనాలు వేయించినట్లు ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యయులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్, ఉపాధ్యాయ బృందం రఘువర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, కనకయ్య, సత్యలక్ష్మి, రాకేష్, సంయొద్దీన్, రాములు, అశోక్, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, బాలకిషన్,వెంకట నారాయణ, శ్రీలత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

**దుబ్బాక....**

రాయపోల్ మండల పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులకు యోగ ఆసనాలు వేయించారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. మహారాజ్, బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే యోగాతో సాధ్యమవుతుందన్నారు. మానసిక ప్రశాంతత లభిస్తుందని బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరవని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులందరికీ యోగ యొక్క ఆవశ్యకతను వాటి వలన కలిగే లాభాలను విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. నేడు ఉరుకుల పరుగుల జీవితంలో మనుషులు యంత్రాలు గా పని చేస్తున్నారని, తీరిక లేకుండా గడుపుతున్నారు. మానసిక ప్రశాంతత కోసం యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పాఠశాలప్రధానోపాధ్యాయులు నాగరాజు, డా. సాదియా బేగం, హెచ్ ఈ ఓ. శ్రీనివాస్, సూపర్వైజర్ వినోద, ఫార్మసిస్ట్ లింగం, మోహన్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్, స్టాఫ్ నర్స్ మంజు, యోగ ట్రైనర్ సంతోషి, ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూరు...**

ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో యోగ సాధనను ఒక భాగంగా చేసుకోవాలని సిద్ది పేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అలుగోజు గోవర్ధన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు యోగ సాధన ద్వారా విద్యార్థినీ విద్యార్థులు శారీరక ఆరోగ్యం మరియు మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు తడకంటి రాజు వివిధ ఆసనాల ప్రముఖ్యతను వివరిస్తూ సుమారుగా ఒక గంట సేపు విద్యార్థినీ విద్యార్థులచే యోగాసానాలను చేయించారు. అనంతరం యోగా శిక్షకుడు తడకంటి రాజును రాజగోపాలపేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అలుగోజు గోవర్ధన్, రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సరితమరియు కళాశాల సిబ్బంది మెమెంటో మరియు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాస రెడ్డి, శాఖధిపతులు షహెబాజ్, రామకృష్ణ, రాజమౌళి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత అందరి సామాజిక బాధ్యత...

### - అదనపు డిఆర్డిఓ రవీందర్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 21 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం మనందరి సామాజిక బాధ్యతని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు డిఆర్డిఓ రవీందర్ తెలిపారు. శనివారం అదనపు డిఆర్డిఓ రవీందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెర్ఫ్ లోని డిపిఎం లు, ఏపిఎం లు , సిసి లు మెప్మా సిబ్బందికి ఏర్పాటు చేసిన ఉల్లాస్ యాప్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు డిఆర్డిఓ రవీందర్ మాట్లాడుతూ,లి దేశంలో మహిళల అక్షరాస్యతలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన సెర్ఫ్, అడల్ట్ విద్యా, తెలంగాణ ఓపెన్ స్కూల్, 2 సమగ్ర శిక్ష కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో 100% సాధించాలని కోరారు.జిల్లాలోని స్వశక్తి సంఘ మహిళలను కేంద్రంగా ముందుగా ఆక్షరాస్యులని చేయటం కొరకు ఇప్పటికే 90% సర్వే పూర్తి చేయటం జరిగిందని మరో రెండు మూడు రోజుల్లో ఈ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసి “ఉల్లావ్” యాప్ లో ఎంట్రీ చేయాలని ఆయన కోరారు. సర్వే పూర్తి చేసాక ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక చదువుకున్న మహిళ వాలంటీర్ గా ముందుకు వచ్చి నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా చదవటం, రాయటం వచ్చిన




మహిళల్ని, ఓపెన్ స్కూల్ విధానంలో 10వ తరగతి ,ఇంటర్ పరీక్షలు రాయటం కొరకు ఆడ్మిషన్లు చేయించాలని ఆయన కోరారు.మహిళల కుటుంబాలలో ఉన్న 18 సంల కంటే తక్కువ ఉన్న దివ్యాంగుల పిల్లల వివరాల్ని కూడా ఈ సర్వేలో సేకరించి మండల కేంద్రాల్లోనిభవిత కేంద్రాలకు అనుసంధానం చేసి వారికి ఫిజియోథెరపి, స్పీచ్ థెరఫి లాంటి సేవల్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమాల్ని విజయవంతం చేయటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. హైదరాబాద్ లో శిక్షణ పొందిన అడల్ట్ ఎద్యుకేషన్ కు సంబంధించిన సిఆర్పి లు సెర్ఫ్, మెప్మా సిబ్బంది అందరికి ఉల్లాప్ యాప్ లో ఎంట్రీ కొరకు అవగాహన కల్పించటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎద్యుకేషన్ ఏపిఓ శ్రీనివాస్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ కార్యదర్శి హన్మంత్, జిసిడిఓ కవిత, సెర్ఫ్ డిపిఎం కె.రవి లుఏపిఎం లు , సిసి లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ హైస్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు..

రాజేంద్రనగర్ ప్రతినిధి,జూన్ 21, తెలంగాణ పత్రిక.. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్లో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, రాజకీయ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యోగా యొక్క ప్రాధాన్యత ఆరోగ్య ప్రయోజనాలు గురించి పలువురు వక్తలు మాట్లాడారు. యోగా శరీరానికి, మనస్సుకు సమతుల్యతను తీసుకువస్తుందని, ప్రతిరోజూ యోగా చేస్తే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని వివరించారు.కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు యోగా ఆసనాలు ప్రదర్శించి, యువతకు ప్రేరణనిచ్చారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, యోగా అనేది భారత దేశానికి గర్వకారణమని, దాన్ని ప్రతి ఒక్కరూ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలన్నారు.కార్యక్రమంలొ విద్యార్థులు యోగా ప్రదర్శనలు ఇస్తూ అందరి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమం మణికొండ వాసుల్లో ఆరోగ్యవంతమైన జీవన విధానంపై అవగాహన పెంచేలా నిలిచింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ , నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు , మాజీ ఎంపిటిసి రాఘవ రెడ్డి ,నాయకులు సిద్ధప్ప,బీరప్ప, రవికాంత్ రెడ్డి,, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఏర్పుల కుమార్, లక్ష్మిశ్రీ, నాయకులు శ్రవణ్ కుమార్,శివకుమార్ , గంగాధర్ ,శివగంగ , ఆనంద్ ,మధు కృష్ణ ,యోగ గురువు ప్రదీప్ కుమార్, వి ఆర్ ఫర్ యు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు టీవీ సినీ నటులు మధు, జబర్దస్త్ నటుడు ఫణి , విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రిసెప్షన్ వేడుకలో వధువును దీవిస్తున్న ప్రముఖులు



**- వివాహ రిసెప్షన్ వేడుకలో వధువును దీవిస్తున్న మాల మహానాడు వ్యవస్థాపకులు గుంతెటి వీరభద్రం**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 21)స్థానిక కందగట్ల ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ రిసెప్షన్ మహోత్సవ వేడుకలో ప్రముఖులు శనివారం పాల్గొని వధువును దీవించారు.ప్రముఖ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు,మాల మహానాడు జిల్లా నేత వరద నరసింహారావు మేనకోడలు వివాహ రిసెప్షన్ వేడుకకు ప్రముఖులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాల మహానాడు ముఖ్య నేత,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గుంతేటి వీరభద్రయ్య,అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎం బాబురావు జిల్లా మాల మహానాడు నేత కరాటే వేణు పాల్గొని వధువుకు అక్షంతలు వేసి దీవెనలు అందించారు.ఈ సందర్భంగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వివాహ బంధం ఏ ఏండ్లు వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.దీవించిన వారిలో పలువురు ప్రముఖులు ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ



మెట్టుపల్లి, 21, జూన్, ( తెలంగాణ పత్రిక ). జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,డీఈఓ రాము కు కృత్షతలు తెలియజేసిన టీఎస్ జేయూ నాయకులుజగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ కోరుట్ల నియోజకవర్గ నాయకులు జిల్లా కలెక్టర్ నీ కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీని కల్పించాలంటూ జగిత్యాల జిల్లా డిఈఓ కి తెలియపరచగా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈఓ రాము జర్నలిస్టుల పిల్లలకి 50 శాతం రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్ జెయు నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా టీఎస్ జేయు అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తరి రాజశేఖర్ మాట్లాడుతూ... జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి టీఎస్ జేయూ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,డీఈఓ రాము, సూపరింటెంట్ విజయ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ దివాకర్, మీడియా ఇంచార్జ్ రవి రాజ్, ఈసీ మెంబర్లు గట్ల శ్రీనివాస్, సయ్యద్ ఫిరోజ్, శ్రీనివాస్ నాయక్, సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వధువును దీవిస్తున్న ఏసిపి సాంబరాజు



**- వివాహక రిసెప్షన్ వేడుకలో వధువును దీవించిన ఏసిపి సాంబరాజు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 21)స్థానిక ఖమ్మం పట్టణంలోని ముస్తఫా నగర్ కందగట్ల ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహక రిసెప్షన్ వేడుకలో ఖమ్మం ఎసిపి యు సాంబరాజు పాల్గొని శనివారం వధువుకు దీవెనలు అందించారు. ఖమ్మం పట్టణానికి చెందిన సిపిఐ నాయకులు వరద నరసింహారావు మేనకోడలు వివాహ రిసెప్షన్ వేడుకకు ఏసీపీ సాంబరాజు ముఖ్యఅతిథిగా హాజరై వధువుకు అక్షంతలు వేసి దీవెనలు అందించారు. వారితోపాటు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఎం బాబురావు వరద వెంకన్న మద్దెల అఖిల్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుతోనే అభివృద్ధి,సంక్షేమం

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలి**

**- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 21 తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపీ,జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) చైర్మన్ కడియం కావ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అధికారులు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలను అందించాలన్నారు.పల్లె, బస్తీ దావఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు.గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రాలపై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం స్టూడెంట్ టీచర్ రేషియో ప్రకారం కూడా లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్స్ ప్రారంభించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ



పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాతాన్ని మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారుఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామానికి గౌరవం తీసుకొచ్చిన యువకుడు...

**- కవ్వగూడలో విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నుల పంపిణీ**

**- సేవా కార్యక్రమాల్లో ముందుండే బాలు ముదిరాజ్ %-% ప్రజల నుంచి ప్రశంసల వెల్లువ**

రంగా రెడ్డి బ్యూరో /జూన్ 21(తెలంగాణ పత్రిక )శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో యువకుడు కుక్కల బాలు ముదిరాజ్ తన వార్షిక సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిలులు, పలుకులు వంటి విద్యాసరఫరా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశాడుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల చైర్మన్ సాయిప్రియ, మహిళా సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు, మాజీ ఎంపీటీసీ రొడ్డ నాగేశ్, మాజీ వార్డ్ సభ్యులు రొడ్డ సత్తయ్య, మామిళ్ల కృష్ణ, రొడ్డ రాజు, ప్రభాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ మన గ్రామంలోని విద్యార్థులు చిన్న వయసులోనే ఉత్తమ విద్యను అభ్యసించి, భవిష్యత్‌లో గొప్ప స్థాయికి చేరాలన్న





ఆశయంతో ప్రతి ఏడాది నా వంతు సహాయంగా విద్యాసరఫరా పంపిణీ చేస్తున్నాను. ఇది సేవ కాదు, నా బాధ్యతగా చూస్తున్నాను. విద్యను సాధించడమే గ్రామాభివృద్ధికి బలమైన అడుగు" అని తెలిపారు.ఇదే కార్యక్రమంలో మాట్లాడిన మాజీ ఎంపీటీసీ రొడ్డ నాగేశ్ మాట్లాడుతూ సేవకు వయసుతో సంబంధం ఉండదు అని బాలు ముదిరాజ్ నిరూపిస్తున్నాడు. ఇలాంటి సేవా దృక్పథం ఉన్న యువత గ్రామ అభివృద్ధికి మార్గదర్శకులవుతారు. బాలు చేస్తున్న



ప్రయత్నం యువతకు ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు.పాఠశాల చైర్మన్ సాయిప్రియ మాట్లాడుతూ "ఈ చిన్నారి విద్యార్థులకి సాహాయక విద్యాసరఫరా అందించడం ద్వారా వారు మరింత ఉత్సాహంగా చదువుతారు. బాలు ముదిరాజ్ ప్రతి ఏడాది చేస్తోన్న ఈ సేవా కార్యక్రమం పాఠశాలకే గౌరవం తీసుకువచ్చింది. ఇతని సేవాభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి" అని తెలిపారు.

# యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చు

**%-% ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్**

**- ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ**

శంషాబాద్, జూన్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి):శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలంటే యోగా ఎంతో ఉపయోగకరమని, అదే విధంగా మానసిక శాంతికి కూడా ఇది మార్గదర్శకమని ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శంషాబాద్‌లోని ఇన్ఫంట్ జీస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొని వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు. పాఠశాల అసెంబ్లీ సమయంలో ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ యోగా అనేది నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. ఇది ఏదైనా ఆధునిక పరిణామం కాదు. సనాతన భారతీయ ధర్మంలో భాగంగా మహర్షి పతంజలి



రూపొందించిన శాస్త్రీయ విధానం. యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహార, ధారణ, ధ్యానం, సమాధి అనే ఎనిమిది దశల్లో యోగా పూర్తవుతుంది. ఇది విద్యార్థుల జీవితాలను నిగూఢంగా తీర్చిదిద్దే మార్గం."ఈ సందర్భంగా విద్యార్థులు యోగా పిరమిడ్ ఆకృతులు తయారుచేసి ప్రదర్శించిన ప్రతిభను ఫాదర్



అమల్ ఫ్రాన్సిస్ ప్రశంసించారు. ప్రతి విద్యార్థి రోజూ కొన్ని నిమిషాల పాటు యోగా చేయాలనే లక్ష్యంతో పీఈటీలు దిశానిర్దేశనం చేయాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు యోగా గొప్ప సాధనం కావాలని ఫాదర్ అభిప్రాయపడ్డారు.

# జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం



**- జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి .**

ఏటూరునాగారం(ములుగు)జూన్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్:సమాజానికి పెను సవా లుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరం లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు





అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అంకితభావంతో అధికారులు కృషి చేయాలని, ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు కటుదిటమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, జిల్లా లో ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్నినియంత్రించవచ్చని, ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని, విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తె వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 , కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో సూర్యనారాయణ,డీసీఈబి సెక్రటరీ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీస్, ములుగుమోహన్, సూపరింట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ములుగుడాక్టర్ గోపాల్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ములుగు.దుర్గేశ్వర్, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ములుగుబీకెసైదులు, డీఎస్పీ,, వరంగల్బీబీ. దుర్గేశ్వర్, డిప్యూటీ, ములుగు.సిహెచ్. రవీందర్ రెడ్డి, జిల్లా బిసి అభివృద్ధి అధికారి, ములుగు.పి. సురేష్, జూనియర్ అసిస్టెంట్, ఇంటర్మీడియట్ విద్య విభాగం, ములుగ్వి. శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ప్రొహిబిటీ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, ములుగు ,పాల్గొన్నారు.

## చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు చాలా అవసరం....



**- జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి**

ఏటూరునాగారం(ములుగు) జూన్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లా యువజన క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ ట్ నుండి ఒలంపిక్ రన్ ను జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి ముఖ్యఅతిథిగా పాల్గొని ఒలంపిక్ టార్చ్ తో ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ఒలంపిక్ లో ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటారని ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనడం ఆశయమని, ఒలంపిక్ డే సందర్భంగా విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు అందరి విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో..... జిల్లా యువజన క్రీడల అధికారి సర్దార్ సింగ్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, యూత్ స్పోర్ట్స్ క్రీడల శిక్షకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



నల్లబెల్లి జూన్ 21 తెలంగాణ పత్రిక ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన బిఆర్ఎస్ నల్లబెల్లి మండల పార్టీ నాయకులు...ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోత్ సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలు గెత్తి చాటి, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమాన్ని తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన అపార మేధావి అని కొనియాడారు. అదే విధంగా మలిదశ ఉద్యమానికి , తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసిఆర్ తో కలిసి ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర నలుమూలల గ్రామ గ్రామాన ఉద్యమ ఆకాంక్షను తెలిపేలా చేశారు. అని చెప్పారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది....ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చేట్టుపల్లి మురలీధర్ , మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ , నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్ , నాగేల్లి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ కొత్త గట్టు ప్రభాకర్ , లెంకాల పల్లి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపెల్లి రాజు, మాజీ వార్డు మెంబర్ పెద్ద బోయిన రాజన్న , మాటూరి హరీష్ ,ఉప్పునూతల ప్రభాకర్, సద్దాం, హైమద్ ,తంగెళ్ళ వేణు, రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు....

## చదువుకున్న పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన పూర్వ విద్యార్థులు



చిన్నశంకరంపేట: జూన్ 20 (తెలంగాణ పత్రిక )తాము చదివిన పాఠశాలకు ఏదో చేయాలని ఆలోచనతో పూర్వ విద్యార్థుల ఆలోచన హర్షించదగింది. చిన్న శంకరంపేట మండలం చందంపేట.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 98 లో చదివిన విద్యార్థులు అందరం కలిసి పిల్లల కోసం ఏదో చేయాలని పూర్వ విద్యార్థుల అందరం కలిసి తమకు తోచిన డబ్బులు పోగుచేసుకొని పాఠశాలకు రూ.20వేల రూపాయల రెండు సిస్టం సౌండ్స్ బాక్సులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అందించారు పూర్వ విద్యార్థులు ప్రభు, వేణుగోపాల్ మాట్లాడుతూ, ఇకనుండి చదువుకున్న పాఠశాలకు మా బ్యాచ్ సభ్యులం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభు, వేణుగోపాల్, అబుబాకర్, ఖలీల్, దుర్గయ్య, బిక్షపతి, వెంకటస్వామి ఉన్నారు.

# శరీరానికి,మనస్సుకి శక్తినిచ్చేదే యోగా...

**- రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 21 (తెలంగాణ పత్రిక)ఆరోగ్యకరమైన జీవితం జీవించాలంటే ప్రధాన సూత్రం యోగ అని,శరీరానికి,మనస్సు కి శక్తినిచ్చేదే యోగా అని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు.శనివారం రోజు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జిల్లా ఆరోగ్యం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఇందుకోసం యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు.జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగ ను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు.నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరు విధిగా యోగ ను అలవాటు చేసుకోవాలని,దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు.యోగ శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో



సహాయపడుతుందని యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి..ఏకాగ్రత, రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు.అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితం లో ఒక భాగం కావాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని,వయస్సు తో సంబంధం లేకుండ ప్రతీ ఒక్కరు యోగ



కోసం రోజులో కొంత సమయం కేటాయించాలిసిన అవసరం తప్పకుండ ఉందన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి,జిల్లా వైద్య అధికారి మనోహర్,యువజన యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజనే యులు,వివిధ శాఖలకు చెందిన అధికారులు, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి....

**- జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 21క్షయ వ్యాధి నియంత్రణేలక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్ష జరిపారు. క్షయ,హెచ్ఐవీ నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని,అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు క్షయ వంటి వ్యాధులను నివారించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామగ్రామాన ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ,క్షయ, హెచ్ఐవీ వ్యాధుల నిర్ధారణ కోసం విరివిగా శాంపిల్స్ సేకరించాలని సూచించారు.టీ.బీ సోకినట్లు నిర్ధారణ అయిన వారు క్రమం తప్పకుండా మందులు వాడేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు.క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం టీ.బీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని గుర్తు చేశారు.ఈ మేరకు జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీ.బీ నియంత్రణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి, నిజామాబాద్ ను టీ.బీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హితవు పలికారు.వైద్య పరీక్షలలో పాజిటివ్ వచ్చిన వారికి చికిత్సలు అందించడంతో పాటు



వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితంగా మెలిగిన వారికి కూడా పరీక్షలు జరపాలని,తద్వారా ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టేందేందుకు వీలవుతుందని అన్నారు. ప్రతి రోజు కనీసం రెండు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు,శాంపిల్స్ సేకరణ జరపాలని ఆదేశించారు.ముఖ్యంగా క్షయ వ్యాధి సోకేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. శాంపిల్స్ సేకరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువు లోపు లక్ష్యానికి మించి శాంపిల్స్ సేకరించేలా ఒక్కో ఆరోగ్య కేంద్రం వారీగా లక్ష్యాలు విధిస్తూ,వాటిని పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.క్షయ వ్యాధి, హెచ్ఐవీ నియంత్రణ కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ సమగ్ర నివేదికలు సమర్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ తుకారాం,జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దేవి నాగేశ్వరీ,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరిగే ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలి

ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరిగే ముదినర్సంపేట జూన్ 21 తెలంగాణ పత్రిక తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా సమావేశం తేదీ 27- 6 -2025 శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ముదిరాజ్ మత్స్య సహకార సంఘం సభ్యులతో ముదిరాజ్ మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ సింగల్ విండో అధ్యక్షులు పదవులలో పనిచేసే వారిని వరంగల్ జిల్లా సభకు ప్రతినిధులుగా ఆహ్వానించుట కొరకు దుగ్గొండి మండలం గిర్నిబావి వందన గార్డెన్స్ లో ముఖ్యులతో సమావేశం నిర్ణయించనైనది.పై తేదీన తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా సభకు ప్రతినిధులుగా ఆహ్వానించుట కొరకు నిర్ణయించడం జరిగినది ఇట్టి సమావేశం ముఖ్య ఉద్దేశం తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లాలో పటిష్ట కమిటీల కొరకు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలలో ఉన్న ముదిరాజులని ఏకతాటిపై తీసుకువచ్చి అత్యధిక స్థానాలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా ముద్రబోయిన సుధాకర్ ముదిరాజ్ కి నియామక పత్రాలు ఇవ్వడం జరిగినది జిల్లాలో



ముదిరాజులు తేదీ 27 -6 -2025 రోజున జరిగే విస్తృతి సాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా ప్రత్యేక అతిధులుగా పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి జిల్లా నాయకులు కార్యవర్గం అందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది గౌరవ అధ్యక్షులు జినుకుల కొమ్మాలు ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ , ఎన్ఆర్ఐ



సెల్ కన్వీనర్ సానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం ముదిరాజ్ , జిల్లా చీఫ్ ప్రమోటర్ చామురి సోమయ్య ముదిరాజ్ ,గోనెల పద్మ, గుండ రాకేష్ ,హంస విజయరామరావు, ముద్ర బోయిన వెంకన్న ,రావుల రాజు, తోట సాంబయ్య ,పల్లె రమేష్ ,దారు సాంబయ్య ,కంబాల కోటి ,అల్లాటి నర్సయ్య ,చింతకాయల నరేందర్, చివ్వ కాసినాదం ,తదితరులు పాల్గొన్నారు.రాజ్ మహాసభను విజయవంతం చేయాలి

# నేడు 11.వ.అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**- యోగ మన జీవితంలో ఒక భాగం చేసుకోవాలి**

కొడిమ్యాల జూన్ 21. తెలంగాణ పత్రిక. .జగిత్యాల జిల్లా కొడిమ్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో జూన్ 21న. అంతర్జాతీయ 11.వ.యోగ దినోత్సవాన్ని వాకర్స్ యూనియన్(వ్యాయామ శాఖ)రాపర్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉదయం ఆరు గంటల నుండి 7 గంటల వరకు ఉత్సాహంగానిర్వహించారు. వారు మాట్లాడుతూ యోగాను ప్రతిరోజు మనము సాధన చేసినట్లయితే ఆరోగ్యంగా



మానసికంగా ఉండడానికి యోగ తోడ్పడుతుందని. రోజు వారి జీవన శైలి వ్యవహాసనాలు ధ్యానం శ్వాసభ్యాసాలను అనుసరించడం ద్వారా ఒత్తిడి ఆందోళనల నుంచి విముక్తి లభిస్తుందని వివరించారు.యోగ చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరి యోగ తమ ఇంటిలో అయిన చేయాలి అని చెప్పారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఆరోగ్యం ఉంటే మనం సుఖంగా బ్రతుకుతాం. అందుకని ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రతిరోజు 24 గంటలలో ఒక గంట మన ఆరోగ్యం కోసం యోగాకు కేటాయించాలి అని తెలపడం జరిగింది.యువత ఫోన్లు మరియు మిగతా వ్యసనాలకు



బానిసలు కాకుండ వ్యాయామము నడక యోగ వైపున దృష్టి మళించాలని అని పేర్కొన్నారు.మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి అని అన్నారు.యోగా గురువులు చెప్పే ప్రతి విషయాన్ని విని ఆచరించారు. మన ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యోగా కార్యక్రమం అనంతరం వాకర్స్ యూనియన్ సభ్యులు ఐదు మొక్కలను నాటారు అలాగే ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి వద్ద మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ యూనియన్ సభ్యులు గ్రామ ప్రజలు వివిధ శాఖల సభ్యులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిన్నశంకరంపేట: జూన్ 20 (తెలంగాణ పత్రిక )ఆదివారం 33/11 %ఎిజ% చిన్న శంకరంపేట్ ఎస్ఎస్ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ కి సంబంధించిన మెయింటెనెన్స్ మరియు లైన్ వర్క్స్ జరుగుతున్నందున చిన్న శంకరంపేట లో ఉన్న 33/కె.వి సబ్ స్టేషన్ పరిధిలో ని చిన్న శంకరంపేట తో పాటు , రుద్రారం, చందంపేట గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండదని, ఇండస్ట్రియల్ వినియోగదారులకు, గ్రామాలలోని వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని విద్యుత్. ఏ డి ఈ మోహన్ బాబు. ఏఈ దినకర్ తెలిపారు.

## ఆమనగల్ మార్కెట్లో యర్డులో మార్కెట్ పాలకవర్గం సమావేశం



ఆమనగల్లు జూన్ 21 తెలంగాణ పత్రిక మార్కెట్ యార్డ్ లో కొత్తగా నిర్మించిన ఎనిమిది(8) కమర్షియల్ దుకాణల ప్రారంభోత్సవ విషయంపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించినా మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత నరసింహ ముదిరాజ్. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో మార్కెట్ యార్డ్ లో కొత్తగా నిర్మించిన ఎనిమిది(8) కమర్షియల్ దుకాణల సముదాయం ప్రారంభోత్సవం ఈ నెల 27 తారీఖున 10 గంటల 30 నిమిషాలకు ఈ యొక్క యొక్క కమర్షియల్ దుకాణలు ఓపెనింగ్ చేయడానికి సమయం నిశ్చయించారు. ముఖ్య అతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, హాజరు కావడం జరుగుతుంది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు. అంజయ్య గుప్తా, వెంకట్ రెడ్డి, వస్పుల శ్రీశైలం, తాళ్ల రవీందర్ , జిల్లా రమేష్ గౌడ్ కండి పాండురంగయ్య, జంగయ్య గౌడ్ , నాగిళ్ల యాదయ్య, సంపత్ కుమార్, నరేష్ నాయక్ శ్యామ్ సుందర్ రెడ్డి అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపాలి

**-ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పి శివకుమార్ గౌడ్**

**-దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్**

**-ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూన్ 23న ఛలో రాజ్ భవన్ కార్యక్రమం.**




తుర్కయంజాల్ మున్సిపాలిటీ జూన్ 21(తెలంగాణ పత్రిక ):-దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే మావోయిస్టులు,అమాయక గిరిజనులపై క్రూర దాడులు జరిపి భయానక నరమేధాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని,ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి శివకుమార్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ సమితి ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలన్నారు.అటవీ సంపద,ఖనిజాలు,వనరులు,భూములను అంబానీ,అదానీ వంటి బడా కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని వారు విమర్శించారు.ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం జరిపిన క్రూర మావోయిస్టుల హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాత విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.శాంతిభద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్లను చేస్తున్నదని అన్నారు.డెడ్లైన్ విధించి మావోయిస్టులు,ఆ సంస్థలను అంతం చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య అజెండాను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నట్లు వారు ధ్వజమెత్తారు.ఇలాంటి భయానక దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.ఆర్థిక,రాజకీయ,సామాజిక,సాంస్కృతిక సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు.శాంతిభద్రతల సమస్యగా చూడటం సరైంది కాదన్నారు.ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసీలను చంపుతున్నారని విమర్శించారు.సంపదను బడాబాబులకు ఎలా కట్టబెట్టాలన్నదే మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు.మావోయిస్టులను సాకుగా చూపి దాడులు చేస్తున్నదని అన్నారు.మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు.చర్చలు జరపకుండా వారిని చంపడం ఫాసిస్టు ప్రభుత్వ లక్షణమని విమర్శించారు.ఉగ్రవాదుల సమస్య పరిష్కారానికి పాకిస్తాన్తో సంప్రదింపులు జరుపుతున్న మోడీ ప్రభుత్వం రాజకీయ సమస్య పరిష్కారానికి మావోయిస్టులతో చర్చలెందుకు జరపడం లేదని ప్రశ్నించారు.ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించిన గత ప్రభుత్వాలు ఎలా అయితే గద్దెదిగాయో మీకు కూడా అదే గతి పడుతుందని వారు హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అజయ్,శ్రీకాంత్,రాజేష్,ధర్మ,సంజయ్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరైన నిమ్మకు నీరెత్తని పాలకులు,

**- నూతన రోడ్లపై బిజెపి పార్టీ ప్రజా పోరు రవికుమార్ యాదవ్,**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 21,నిత్యానరకంగా మారిన హఫీజ్ పేట్ చందా నగర్ మంజీర పైప్ లైన్ రోడ్డువిస్తరణ మరియు అభివృద్ధి చేయాలని కోరుతూ భాజాపా ఆధ్వర్యంలో నిరసన పాదయాత్ర కార్యక్రమం,ఊసరవెల్లి లాగా పార్టీలు మారుతూ ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే అరకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ వెంటనే రాజీనామా చేయాలి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,నిత్యం నరకయాతన పడుతూ వేలాది మంది వాహనదారులు ఉద్యోగాలకు వెళ్లాలన్నా, బయటకు వెళ్లి వ్యాపారం చేసుకోవాలన్న ,చదువుకునే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా రోడ్ల పరిస్థితి బాగు లేక నరకం చూస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ నాయకత్వంలో ,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ సమక్షంలో, డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షతన ఈరోజు హఫీజ్పేట్ మంజీరా రోడ్డు నుండి చందానగర్ మున్సిపల్ కార్యాలయం వరకు ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు.నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ, వేసవికాలం మొత్తం విశ్రాంతి తీసుకుని బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ అధికారుల నిర్లక్ష్యం ,ప్రజా ప్రతినిధులు అలసత్వం వలన ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను భారతీయ జనతా పార్టీ భుజాలపై వేసుకొని సమస్యల పరిష్కార దిశగా ప్రజా పోరాటం చేస్తున్నామని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తెలిపారు.వర్షాకాలం నెత్తిమీదికి వచ్చిన సమయంలో అధికారులు ఇప్పుడు మత్తు నిద్ర వదిలి ఎక్కడ రోడ్డు అక్కడ ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్పిస్తూ రాక్షసానందం పొందుతున్నారు, తస్మా జాగ్రత్త ప్రజలను ఇబ్బంది పెడితే వదిలే ప్రసక్తే లేదని అధికారులను, ప్రజా ప్రతినిధులను హెచ్చరిస్తూ ,నిలిచిపోయిన రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి రోడ్ల సమస్యలపై వినతి పత్రం రాసి జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ ,కో -కన్వీనర్, రాష్ట్ర జిల్లా డివిజన్ మాజీ- నూతన అధ్యక్షులు, మహిళా మోర్చా, యువ మోర్చా, వివిధ కాలనీ ఆదిత్య అపార్ట్మెంట్స్, వినాయక నగర్, ప్రకాష్ నగర్, ఏపీ ఎన్జీవో కాలనీ, సాయిరాం టవర్స్, వైశాలి నగర్, ఆల్విన్ కాలనీ ,మైత్రి నగర్ ,మదీనాగూడ , కల్కి హైట్స్ , ఆర్టీసీ కాలనీ, మై హోమ్ జెవెల్, ఇంజనీరింగ్ ఎంక్లేవ్, హుడా కాలనీ, గంగారం మొదలగు కాలనీవాసులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.








## జనం మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి...

**- కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండించిన పింగిలి రమేష్..**



హుజురాబాద్ జూన్ 21 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శుక్రవారం అర్ధరాత్రి శంషాబాద్ ఎయిర్పోర్టులో వరంగల్ జిల్లా సుబేదారి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఓటు వేసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారని తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాడని అలాంటి వ్యక్తిపై రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. అతి చిన్న వయసులోనే ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్పుగా ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన కౌశిక్ రెడ్డి నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం చూసి ఇది నచ్చని అధికార పార్టీ కౌశిక్ రెడ్డి పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఇలాంటి కేసులకు కౌశిక్ రెడ్డి భయపడడని అన్నారు. కౌశిక్ రెడ్డి ఒక్కడు కాదని ఆయన వెంట హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలతోపాటు నాయకులు పార్టీ అధిష్టానం ఆయన వెంట ఉందన్నారు. బేషరతుగా ఆయన పై పెట్టిన కేసులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో మరో ఉద్యమం తప్పదని ఆయన అన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘన నివాళులు అర్పించిన రాగం



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 21,ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివి.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆ మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ప్రజల వెన్నంటి ఉండి రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. ఒక భారతీయ విద్యావేత్త మరియు సామాజిక కార్యకర్త అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, యాదాగౌడ్, గోవింద్ చారీ, కే రాంచందర్, భేరి రాంచందర్ యాదవ్, సంగారెడ్డి, సాయన్న, నిరంజన్, పద్మారావు, గోపాల్ యాదవ్, బస్వయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్, యాదగిరి, సుధాకర్, సత్యనారాయణ, నరసింహ, సుధాకర్ రెడ్డి, రవీందర్, మహేష్ చారీ, మల్లేష్ యాదవ్, నయీమ్, కృష్ణ, నటరాజ్, తుకారామ్, అనిల్, పంచాంక్షరీ యాదవ్, మహిళా నాయకురాళ్లు సౌజన్య, భాగ్యలక్ష్మి, కుమారి, లక్ష్మి, జయ, సుధారాణి, గౌసియా, కళ్యాణి, ముంతాజ్ బేగం, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట కేజీబీవి హాస్టల్ నీ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.



**- ఏకరూప దుస్తుల పంపిణీలో ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం.**

**- స్పెషల్ ఆఫీసర్, ఇంచార్జి ప్రిన్సిపల్ కు షోకేస్ నోటీసు లు.**



సదాశివపేట,జూన్ 21, (తెలంగాణ పత్రిక)సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ రోడ్ లో గల కేజీబీవీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం టిఫిన్ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుంది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీలో జాప్యం జరగడం పట్ల కలెక్టర్ ఎంఈఓ శంకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రంలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి కావాలని ఎంఈఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఊర్మిళ, స్పెషల్ ఆఫీసర్ లలిత లకు షోకాసు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం - మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 21) ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఎటువంటి ముందస్తూ నోటీసులు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరిపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేయడం ద్వారా ప్రజల గొంతును అణిచివేయాలన్న ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇలాంటి చర్యలకు ప్రజలు తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని నామ పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని, ఆయనపై పెట్టిన అన్ని తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కుట్రలతో బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం ఇంకా ఉధృతమవుతుందని నామ స్పష్టం చేశారు.

# జిల్లా ఆసుపత్రిలో చైతన్య జ్యోతి మహిళా సంఘం ద్వారా క్యాంటీన్ ప్రారంభం.



**- అదనపు డిఆర్డిఓ రవీందర్**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 21 ( తెలంగాణ పత్రిక ) జిల్లా ఆసుపత్రిలో చైతన్య జ్యోతి మహిళా సంఘం ద్వారా క్యాంటీన్ ప్రారంభించినట్లు అదనపు డిఆర్డిఓ రవీందర్ తెలిపారు.శనివారం అదనపు డిఆర్డిఓ రవీందర్ జిల్లా ఆస్పత్రిలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు డిఆర్డిఓ రవీందర్ మాట్లాడుతూ,కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలన్నారు.అనంతరం రోగులకు అదనపు డి ఆర్ డి ఓ అల్పాహారం, లంచ్ అందించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో యోగా గురువుకు సన్మానం




కోదాడ : జూన్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం నాడు కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా భవాని నగర్ వాసి వేనేపల్లి ప్రసాద్ కోదాడ లో ఉచిత యోగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు అన్నారు.ఈ సందర్భంగా వేనేపల్లి ప్రసాద్ మాట్లాడుతూ యోగా వలన బీపీ ,షుగర్,థైరాయిడ్,కిడ్నీ, వెన్నెముక సమస్యలను అధిగమించవచ్చు అన్నారు.ప్రజలు ఉచిత యోగా శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్ ,జడ్ సి వంగవీటి నాగరాజు, ఆర్ యస్ బోనాల సైదారావు ఉపాధ్యక్షులు రంగా కోటేశ్వరరావు,వాసవి యూత్ క్లబ్ సెక్రటరీ అఖిల్ సాయి లు పాల్గొన్నారు.

# సేవతో నిండిన నో బ్యాగ్ డే




**- : వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ప్రగతి విద్యార్థులు.**

రాయికల్,జూన్ 21(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు “నో బ్యాగ్ డే”ను మరపురానివిధంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా రేగుంట గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యము వృద్ధులకు ఒకపూట భోజనం వితరణతో పాటు,పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు,ఇతర ఆవశ్యక వస్తువులు అందజేశారు. విద్యార్థులు వృద్ధులతో మమేకమై మానవీయతకు ఉదాహరణగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ,“నో బ్యాగ్ డే అంటే కేవలం పాఠ్యపుస్తకాలు లేని రోజు మాత్రమే కాదు, జీవితాన్ని నేర్చుకునే అవకాశం కూడా.ఈ సేవా కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమాజంలో తమ పాత్రను గ్రహించేందుకు మేలైన అవకాశం లభించింది” అని అన్నారు.వృద్ధులు విద్యార్థుల ప్రేమతో మెరసిపోతూ,వారి పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేశారు.విద్యార్థుల హృదయాన్ని తాకే ఈ వినూత్న కార్యక్రమం నో బ్యాగ్ డేకు సార్థకత చేకూర్చింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు స్వామి, రమేష్, గోపాల్ రెడ్డి, రమ్య, సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేలను చూస్తున్న నిఘా నేత్రాలు...

**- పట్టించుకోని అధికారులు**

కామారెడ్డి, జూన్ 21,(విజయ క్రాంతి)రాజన్న సిరిసిల్ల సిద్దిపేట కామారెడ్డి జిల్లా లా మధ్యలో ఉన్న దోమకొండ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో కోనాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ సాక్షిగా నిఘా నేత్రాలు నేలని చూస్తూ ఉండడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన కోనాపూర్ లో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం విచారకరమని గ్రామ ప్రజలు భావిస్తున్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాపూర్ గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు దత్తత గ్రామంలో నిఘా నేత్రాలు నేలకొరగడంపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,పోలీసులు తారతమ్యం చూపిస్తున్నారని గ్రామంలో అభివృద్ధి నోచుకోకపోవడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, కామారెడ్డి జిల్లా ,సిద్దిపేట జిల్లాల సరిహద్దు ప్రాంతంగా ఉన్న కోనాపూర్ గ్రామంలో నిఘా వ్యవస్థ నిర్వీర్యం కావడంపై నిఘా నేత్రాలు నేలకొరకడంతో అక్రమ చొరబాటులు మత్తు పదార్థాలు గంజాయిల సరఫరాకు, అక్రమ ఇసుక రవాణాకు కేంద్ర బిందువుగా ఉన్నట్లు, అధికారులు పోలీసుల అండదండలతో సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నెల కాగానే అక్రమ రవాణా, చేసే వారి వద్ద నుండి మామూలు వస్తే సరి



అనుకున్న అధికారుల తీరు మారాలని ప్రజల క్షేమం కోసం కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రోత్సహిస్తూ ఒక కెమెరా 100 మందికి సమానమని అవగాహన కల్పిస్తున్న అధికార గణం మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన కోణాపూర్ లో నిఘా నేత్రాలు నేలకొరిగిన పట్టించుకోకపోవడంపై పోలీసు వ్యవస్థ పనితీరు అధికారుల నిర్లక్ష్య ధోరణి వ్యక్తం అవుతుంది. అక్రమ గంజాయి రవాణా, మత్తు పదార్థాలు, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని అన్ని శాఖల అధికారులు ప్రతి దినం అవగాహన కల్పిస్తున్నప్పటికిని కొందరి అధికారుల పనితీరు వలన పూర్తి శాఖ పూర్తి అధికారుల పై అధికారుల వరకు చెడ్డ పేరు రావడం పట్ల ప్రజల్లో అధికారులపై




నమ్మకం కోల్పోతున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు. అధికారుల తీరు మార్చుకొని మామూళ్ల మత్తులో జోగకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సీసీ కెమెరాలు పునరుద్ధరణకు చర్యలు తీసుకొని అక్రమ రవాణాను అక్రమ గంజాయి రవాణాను అరికట్టే క్రమంలో ఈ సీసీ కెమెరాలు నేలకొరిగాయని పలువురు భావిస్తున్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికిని ప్రముఖ కూడలిలలో చౌరస్తాలలో కెమెరాలు నేలకొరకడం గానీ పని చేయకపోవడంపై అక్రమార్కుల నిఘంటుందని భావిస్తున్నారు. అధికారులు మాత్రం చూచి చూడనట్లు అక్రమార్కులకు అండగా అక్రమ రవాణాకు తమ వంతు సహాయంగా సీసీ కెమెరాలను పట్టించుకోవడంపై మేధావులు పెదవి విరుస్తున్నారు.

# శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

నల్లబెల్లి జూన్ 21 తెలంగాణ పత్రిక నల్లబెల్లి శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది విద్యార్థిని విద్యార్థులు యోగ ఆసనాలతో అలరించారు ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు యోగా శుభాకాంక్షలు తెలుపుతూ యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని యోగ వలన మానసిక ఆలోచన విధానం మెరుగుపడుతుంది అని తెలియజేశారు మెరుగైన ఏకాగ్రత యోగ వలన లభిస్తుంది అని తెలియజేశారు యోగ ఆసనాల వలన శరీరము మనసుకు సమన్వయం కలుగుతుంది అని తెలియజేశారు మనసుకు ప్రశాంతత విశ్రాంతి కలుగుతుంది రోజు ఉదయం సాయంత్రం యోగ చేయడం వలన మానవ స్థితిగతులు ఆరోగ్యం లభిస్తుంది అని తెలియజేశారు అలాగే మన పాఠశాలలో అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే రోజు ఉదయం



సాయంత్రం కరాటే యోగా క్రీడలకు సంబంధించి డైలీ 1:30 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీస్ జరుగుతాయని అలాగే విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని పేర్కొన్నారుయోగ ఫర్ వన్ ఎర్త్ ఎ వన్ హెల్త్ం ఆఫ్ యోగ 2025ను




విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్ రెజ్లింగ్ కోచ్ ఇటికాల దేవేందర్ పి ఈ టి చందన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం కావాలి....

**- పోలీసుల ప్రతిభను వెలికితీసేందుకే జిల్లా స్థాయి పోలీసు డ్యూటి మీట్..**

**- ఉత్తమ ప్రతిభ ఆధారంగా జోనల్ డ్యూటి మీట్ కు ఎంపిక: జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

సంగారెడ్డి కాంసెప్సీ ( తెలంగాణ పత్రిక ) జూన్ 21 శనివారం తేదిబీ 21.06.2025 నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్., ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలని ఆదేవిధంగా న్యాయనిరూపణ జరగాలంటే సరైన, అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ డిజిపి



ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుంది అన్నారు. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించడం, జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్



లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయి. ఈ పోటీలలో రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుంద అని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ,జూన్ 21 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, యోగ శిక్షకులు, జిల్లా బౌద్ధిక్ ప్రముఖ బూడిద మచ్చగిరి లు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు ఈరోజు యోగా దినోత్సవం నిర్వహిస్తున్నాయని అన్నారు. ప్రతిరోజు యోగా ఒక గంట చేయడం వల్ల ఎటువంటి వ్యాధులు, హార్ట్ ఎటాక్, పక్షవాతం, శ్వాసకోస సమస్యలు మన దరి చేరవన్నారు. ప్రతిరోజు అందరూ యోగ తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సైదులు, ఆకుల రమేష్, కొక్కొండ లక్ష్మీనారాయణ, బానోతు శత్రు నాయక్, డొంకని రాజు గౌడ్,, బొల్లు నరసింహ యాదవ్, మాలోతు రమేష్ నాయక్ ,బానోతు శంకర్ నాయక్ ,మేకల పాండు యాదవ్, ఏడుముల మహేందర్, కూరెళ్ళ సందీప్ చారి ,ఎలగల భాను ప్రసాద్, కందుకూరి వేణు, శ్రీకాంత్ నాయక్, రమేష్ నాయక్, మాలోతు నరేందర్ నాయక్, బాల ఆదిత్య, ఒగ్గు శివప్రసాద్, శ్రీధర్, జూకోటి విష్ణు, బర్మ అనిల్, డాక్టర్ ప్రకాష్ నాయక్, భాను, శివ ,లోకేష్ ,భరత్ పాల్గొన్నారుజెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో. ........ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పతాంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప వరం యోగా అని, ప్రతిరోజు యోగా అభ్యాసం చేసినట్లయితే ఉన్నత వ్యక్తిత్వ నిర్మాణం జరిగి శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత పెంపొంది తద్వారా ఉత్తమ సమాజం తయారవుతుందని అన్నారు. వ్యాధి రహిత భారతదేశం తయారు కావాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని అన్నారు. ఇంత గొప్పదైన యోగా కేవలం భారతీయులకే



పరిమితం కావద్దని, ఇది విశ్వవ్యాప్తం కావాలన్న సంకల్పంతో 2015లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం పగటి సమయం అధికంగా ఉండే జూన్ 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరపాలని ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించి ఆమోదించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమౌళి, ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్రావు, దేసా శ్రీనివాసాచారి ,పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్ ,దూదిపాల జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, ముసుగుల సుజాత, శ్రీరామ్ బట్ల మాధురి, బాసెట్టి విష్ణు, బీరవెల్లి హారిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి జీవపత్రాలను అందజేసిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ



నర్సంపేట జూన్ 21 తెలంగాణ పత్రిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు పల్లె ప్రజా పాలన ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లను ముగ్గు పోసి జీవపత్రాలను అందించిన వరంగల్ డిస్టిక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ బూస్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి హనుమంతరావు బండారుపల్లి దేశింగరావు గుంటూరు పల్లె కార్యదర్శి అజయ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వేజెండ్ల శరత్ కోసూరిశ్రీను తిరుపతమ్మ చుండు అనంతమ్మ పెండ్యాల సీతమ్మబొట్ల నరసింహారావు మందలపు వెంకటేశ్వర్లు చుండు ఈశ్వరరావు కోసూరి వెంకటరమణ సౌరపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్



రాయికల్ జూన్ 21(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మార్కెట్ ప్రాంగణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అమృత్ 2.0 వందరోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ పిండి వంటకాలను ప్రదర్శించారు. కొంతమంది ఆ పిండి వంటకాలను కొన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి శరణ్య, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలవెలుగు పాఠశాల లో నిత్యవసర సరుకులు, పుస్తకాలు పంపిణీ చేసిన ఎస్బిఐ ఎస్ యూ హెచ్ సీ యూనియన్



పినపాక, జూన్ 21(తెలంగాణ పత్రిక) స్వర్గీయ ఎస్బిఐ ఎస్ యూ హెచ్ సీ యూనియన్ అధ్యక్షులు వై.తరకనాథ్ జయంతి సందర్భంగా మణుగూరు బాలవెలుగు పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నిత్యవసర సరుకులు, నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు.తొలుత స్వర్గీయ వై.తరకనాథ్ కి ఆ సంఘం ఎస్బిఐ ఉద్యోగులు ఘన నివాళి అర్పించారు. ఎస్బిఐ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నాయకుడు ఎన్నో పోరాటాలు నిర్వహించి పలు డిమాండ్ల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన మార్గంలోనే పయనిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మణుగూరు, మణుగూరుపీవీ కాలనీ ,ఏడుళ్ల బయ్యారం, జానంపేట బ్రాంచిల ఎస్బిఐ,తదితరులు పాల్గొన్నారు

# " సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరం"



ఎల్లారెడ్డి, జూన్21(తెలంగాణ పత్రిక): సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరమని రామారెడ్డి మండల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ గుప్తా అన్నారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక మనిషి ఆరోగ్యంగా జీవించడానికి యోగ చేయడం నేర్చుకోవాలన్నారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని విద్యార్థులకు సూచించారు.

# ఘనంగా చల్లూరులో యోగా దినోత్సవ వేడుకలు...

## - అంగన్వాడీ కేంద్రంలో అలరించిన చిన్నారుల యోగాసనాలు..

వీణవంక ప్రతినిధి,జూన్ 21( తెలంగాణ పత్రిక)వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని, చల్లూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చల్లూరు నందు ఉదయం 9 గంటలకు యోగా యొక్క ప్రాముఖ్యత, యోగా వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్యం పై యోగాయొక్క ప్రభావం ఎలా ఉంటుందో, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎడ్ల సుచిత్ర, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యోగాసనాలపై అవగాహన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులపై అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వివరించారు . శ్రీరాముల పేట గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడి టీచర్ స్వర్ణ రాణి ఆధ్వర్యంలో యోగా ఇన్స్ట్రక్చర్ దేవునూరి శ్రీనివాస్ ప్రీస్కూల్ పిల్లలకు యోగ ఆసనాలు నేర్పించారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ స్వర్ణ రాణి మాట్లాడుతూ.. ప్రీస్కూల్ పిల్లలకు, కిశోర బాలికలకు, బాలింతలకు,గర్భిణీలకు యోగ వల్ల కలిగే లాభాలను వివరిస్తూ,యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శ్రీరాముల పేట అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు.మల్లారెడ్డి పల్లి గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా చేస్తున్న బీజేపీ 93 బూత్ అధ్యక్షులు కర్రె నాని యాదవ్, కార్యదర్శి గోనెల పెద్దలు,బీజేపీ 94 బూత్ కార్యదర్శి ఆర్షం శ్రీనివాస్, దూలం నరేష్, అనిల్, కొడగ్రెడ్డి,షాబుద్దీన్,మహేందర్,సందీప్, అభిలాష్, ఆర్షం సాయి, శ్రీకాంత్, వెంకటేష్,సాగర్,బిక్షపతి, బిట్టు, కర్రే రిశ్విత్, చల్లూరు పి హెచ్ సి హెచ్ఈఓ, హెచ్ వి, మెడికల్ సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది

## - న్యాయమూర్తి వరప్రసాద్

కామారెడ్డి, జూన్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )కామారెడ్డి జిల్లా నేడు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా చైర్మన్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ప్రధాన న్యాయ మూర్తి వరప్రసాద్ శనివారం లిటిల్ స్కాలర్స్ హై స్కూల్, కామారెడ్డిని సందర్శించారు. తెలంగాణలోని లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ భారతదేశంలోనే మొట్టమొదటి స్కూల్ ఆధారిత రేడియో స్టేషన్ అయిన "లిటిల్ స్కాలర్స్ రేడియో" ను ప్రారంబిచింధి అని తెలిసి పాఠశాల యాజమాన్యాన్ని అభినందిచారు. ఈ వినూత్న ఆలోచన ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసం, సమాచార నైపుణ్యాలు మరియు సృజనాత్మకత అభివృద్ధి చెందనున్నది విద్యార్థుల్లో న్యాయపరమైన అవగాహన పెంపొందించడానికి, సమాజానికి ఉపయోగపడే చట్టాలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, న్యాయమూర్తి స్కూల్ లో నిర్వహించిన ప్రత్యేక రేడియో పోడ్కాస పాల్గొన్నారు. ఈ పోడ్కాస్ట్ ద్వారా "డ్రగ్ దుర్వినియోగం %-% దాని దుష్పరిణామాలు వివరాలు అందించారు ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు పదార్థాల వాడకంపై చట్టపరమైన అవగాహన పెంపొందించడం, వారిలో బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని నెలకొల్పడం ముఖ్యలక్ష్యంగా ఉంచినట్టు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమం పాఠశాల పిల్లలకు చేరడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా వినిపించేందుకు మంచి వేదికగా నిలుస్తోంది అని తేలిపారు. తరువాత, 10వ తరగతి విద్యార్థులకు ఉద్దేశించి ఫోక్స్ చట్టం లైంగిక వేధింపుల చట్టాలపై ఇతర చట్టాల పై న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఇందులో బాలలపై లైంగిక నేరాల నుండి రక్షణ కోసం చట్టం అందించే అవకాశాలు, విద్యార్థుల హక్కులు, మొదలైన అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. విద్యార్థులతో సూటిగా సంభాషిస్తూ, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంత ముఖ్యమ అని చెప్పారు.ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ పున్న రాజేష్, ప్రిన్సిపాల్ స్వాతి ప్రియా , ఉపాధ్యాయులు ప్రత్యుష జిల్లా న్యాయసేవాధికార



సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి , సంస్థ సిబ్బంది ఖాన్ , సాయి ప్రణీత్ విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు.ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికారి కమిటీ చైర్మన్ హృదయపూర్వకంగా ప్రశంసించారు పాఠశాల యాజమాన్యం , టీమ్‌కు అభినందనలు తెలిపారు

## జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయడం లో కృషి చేసిన పోలీస్ అధికారులను

# సిబ్బందిని అభినందించిన జిల్లా జడ్జి రత్న పద్మావతి

తెలంగాణ పత్రిక జూన్ 16 జగిత్యాల జిల్లా ప్రతినిధి రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి తేదీ 14.06.2025 శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 2500 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ వారిని గౌరవ జిల్లా జడ్జి శ్రీమతి రత్న పద్మావతి గారు అబినందించారు ఈ రోజు జిల్లా కోర్టు ప్రాంగణం లో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి శ్రీమతి రత్న పద్మావతి గారు మాట్లాడుతూ .. పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు.అదనపు జిల్లా జడ్జి %నా%. నారాయణ గారు, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ గారు , ఇతర న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు మరియు జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయం

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 21, కోట్ల నిధులు వెచ్చిస్తూ కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 9.10 కోట్లతో నూతనంగా చేపట్టనున్న మంచినీటి పైప్ లైన్ పనులకు,బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మరియు భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని శంకుస్థాపన చేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీశేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 9.10 కోట్లతో నూతనంగా చేపడుతున్న మంచినీటి పైప్ లైన్ పనులకు,బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మరియు భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు ఈ రోజు గౌరవ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు గౌరవ పీఏసీ చైర్మన్, శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.మొదటగా నల్లగండ్ల హుడా కాలనీ లో గల సాయి గ్రీన్ మెడోస్ లో రూ.24.50 లక్షలతో మంచినీటి పైప్ లైన్ పనులకు, నల్లగండ్ల హుడా కాలనీ లోనీ ఎపిస్టెమో స్కూల్ సర్కిల్ నుండి రామ్‌కీ ఆర్బిట్ గేట్ వరకు రూ.8.50 కోట్లతో బిటి రోడ్డు, రాంకీ కాస్మోస్ నుంచి నవోదయ కాలనీ వరకు రూ.36.00 లక్షలతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజల్లో నిత్యం మమేకమై, బస్తీ వారీగా సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అనేక అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టినట్లు వెల్లడించారు. వీటిలో మంచినీటి పైప్ లైన్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, పాత పైప్ లైన్లను పునఃనిర్మాణం, పార్కుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులు ఉన్నాయి అని ఆయన తెలిపారు.మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది. రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గచ్చిబౌలి డివిజన్ నీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ అభిషేక్ రెడ్డి,డీఈ విశాలాక్షి, ఏ ఈ రషీద్,హెచ్ఎండిఏ సూపరింటెండింగ్ ఇంజినీర్ అప్పా రావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వినయ్ దత్ ,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్. నితీష్ రెడ్డి. రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వసంత కుమార్ యాదవ్,రంగారెడ్డి అర్బన్







జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షులు హనుమంత్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,వెంకటేశ్వర రావు సుమన్ ,రంగస్వామి, చిన్న ,నర్సింగ్ రావు, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద్,నర్సింగ్ రావు,శివ, కృష్ణ, విష్ణు, సాయి, సాయి విగ్నేష్, దివేష్, గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు పాల్గొన్నారు,కార్యకర్తలు,అనుబంధ సంఘాలప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,హెచ్ఎండిఏ అధికారులు ,అభిమానిలు, కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

# యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలి

కోదాడ : జూన్ 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచు కోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని నాగార్జున లాడ్జ్ కాంప్లెక్స్ లో శ్రీ వెంకటేశ్వర హోటల్ ను ప్రారంభించి మాట్లాడారు. హోటల్ యజమానులు స్థానికులకు ఉపాది అవకాశాలు కల్పించాలన్నారు. వ్యాపార వాణిజ్య రంగాల అభివృద్ధితో పట్టణ అభివృద్ధి జరుగుతుందన్నారు. హోటల్ వినియోగదారులకు రుచికరమైన పలహారాలు తినుబండారాలు అందజేసి పేరు గడించాలన్నారు. నాణ్యమైన సేవలతో వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, నాయకులు ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ కమదన చందర్ రావు, హోటల్



నిర్వాహకులు గుండపునేనివేణుగోపాలరావు, గుండపునేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# వేంపల్లి లో రైతు రుణమాఫీ జాబితా..

మల్లాపూర్ జూన్ 21( తెలంగాణ పత్రిక ) మల్లాపూర్ మండల పరిధిలోని వేంపల్లె లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2024 రైతు రుణమాఫీ జాబితా వేంపల్లి గ్రామపంచాయతీలో ఎ ఈ ఓ గజానంద్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల జాబితా విడుదల చేయడం జరిగింది.వేంపల్లి గ్రామ రైతు రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య 323, రుణమాఫీ అయిన మొత్తం ?2,62,76,136.00 ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టపల్లి జలపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోతు శేఖర్, కనుక లక్ష్మణ్ దేవన్న తదితర రైతులు పాల్గొన్నారు




# అమరుడైన గాజర్ల రవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిటిసి...

హుజురాబాద్ జూన్ 21 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గజర్ల అశోక్, ని వారి స్వగ్రామం వెలిషాలలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి మర్యాదపూర్వకంగా కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, అమరుడైన గాజర్ల రవి ఫోటోకి పూలమాలలు వేసి,కన్నీటి జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశినా గజర్ల రవి కి జోహార్లు తెలుపుతున్నామన్నారు. ఉన్న ఊరిని కన్న వాళ్ళని వదిలి ఈ సమాజమే నా తల్లిదండ్రులు అంటూ,సమాజ విముక్తి తన ముందున్న కర్తవ్యం అని అడవి బాట పట్టరన్నారు. మావోయిస్ట్ ఉద్యమంలో దశాబ్దాల కాలం పనిచేసి సమసమాజ స్థాపన కోసం అమరులయ్యారని ఈ సందర్భంగా



పేర్కొన్నారు. వాసాల రామస్వామి తో పాటు కుమార్ యాదవ్, అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ దేవునూర్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ధర్మసాగర్ జూన్ 21 (తెలంగాణ పత్రిక):హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జడ్.పి.హెచ్.ఎస్ దేవునూర్ లో జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద అధ్యక్షతన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు యోగాసనాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ ప్రఫుల్ల కుమార్ విద్యార్థిని విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సునంద విద్యార్థిని విద్యార్థులకు యోగ చరిత్ర యోగాసనాల వలన కలిగే మానసిక శారీరక ఆధ్యాత్మిక ప్రయోజనాలను గూర్చి వివరించారు దైనందిన జీవితంలో రోజుకు ఒక గంట యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలమని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై రావుల రణధీర్ రెడ్డి





నర్సంపేట జూన్ 21 తెలంగాణ పత్రిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి నందు రావుల రణధీర్ ఎస్ హెచ్ ఓ దుగ్గొండి పోలీస్ స్టేషన్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ఫోన్లకి మెసేజ్లు పంపి మీకు వంద రూపాయలు పంపించాము తీసుకోవడానికి ఈ లింక్ ఓపెన్ చేయండి అని చెప్పి ఆ లింకు ఓపెన్ చేయగానే మీ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులు అన్ని టస్కరించడం జరుగుతుంది అలాగే మీకు బహుమతులు వచ్చినాయి తీసుకోండి అని మోసం చేయడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులంతా కూడా ఎట్టి పరిస్థితిలో పదవ తరగతి వరకు సెల్ ఫోన్లు వాడకుండా మీకు ఉన్నటువంటి పుస్తకాలను చదువుతూ ఉంటే దానిలో ఉండేటువంటి విషయ జ్ఞానం పొందవచ్చు. పాఠశాల నుండి ఇంటికి వెళ్ళగానే ఇంటి వద్ద జులై గా తిరగకుండా పుస్తకాలు పట్టుకొని చదవాలని తెలపనైనది. అసాంఘిక శక్తులతో జాగ్రత్తగా ఉండాలని తెలుపునైనది. విద్యార్థులు మాయమాటలకు లోన్ కావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి విద్యార్థులు యూట్యూబ్లో చూస్తూ రీల్స్ చూస్తూ వారి యొక్క సమయాన్ని వృథం చేసుకోవద్దు అని కోల్పోయిన సమయం తిరిగి రాదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి వారి సిబ్బంది సుశీల విజయలక్ష్మి తదితరులు

# యశశ్రీ హైస్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు...






కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 21.కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ హైస్కూల్లో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ప్రముఖ యోగా గురువు కప్ప సాయిలు నీలి అశోక్ చారి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా యశశ్రీ స్కూల్ కరస్పాండెంట్ అనిల్ మాట్లాడుతూ... ప్రాచీన దేశమైన భారతదేశం యోగాకు కేంద్ర బిందువుగా ఉందని పురాణాల నుండే ఋషులు, మునులు యోగాను ఆచరించడం ద్వారా యోగా భారతదేశంలో విరాజిల్లుతుందని చెప్పారు. భారతదేశ సంపద అయిన యోగ ప్రస్తుతం ప్రపంచంలోని 195 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం ప్రతి భారత పౌరుడికి గర్వకారణం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని సూచించారు. ప్రతిరోజు యోగా చేయడం అలవర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్, స్థానిక నాయకులు కమ్మరి శ్యామ్, మంగలి విట్టల్,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగంపేట కార్యదర్శి షో కాజ్ నోటీస్ జారీకి కలెక్టర్ ఆదేశం





కామారెడ్డి, జూన్21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. శనివారం లింగంపేట మండల కేంద్రంలోని గత సంవత్సరం డయేరియా సోకిన ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్యక్రమాలు సరిగా లేకపోవడంతో ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ సంబంధిత లింగంపేట్ పంచాయతీ కార్యదర్శికి షోకాస్ నోటీసు జారీచేయాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పక్కాగా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని లేనిచో చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించగా జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు లింగంపేట్ పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, డిఆర్డిఓ సురేందర్, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న బ్యాంకులపై చర్యలు తీసుకోవాలి

### - మైస ఉపేందర్ మాదిగ ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు



ధర్మసాగర్ జూన్ 21 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు పంటలు వేసుకోవడానికి ఒక భరోసాగా మారుతుంటే బ్యాంకు వాళ్లు మాత్రం వాళ్ల పని వాళ్ళు చేసుకుంటూ వెళ్తున్నారనీ ప్రభుత్వం ఒక పక్క రైతులకు అండగా ఉండాలని రైతుబంధు వేస్తుంటే మరో పక్క బ్యాంకు వాళ్లు మహిళా సంఘంలో లోన్ ఉంది అని పర్సనల్ లోన్ ఉందని పాత బాకాయిలు ఉన్నాయని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ పెట్టుబడి లేక రైతులు ఇబ్బంది పడుతుంటే బ్యాంకులు మాత్రం రైతు బంధును ఊడ్చే పనిలో నిమగ్నం అయ్యాయన్నారు.అలాంటి బ్యాంక్ ల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని మైస ఉపేందర్ మాదిగ అన్నారు.

# 144 కోట్ల 84 లక్షల రైతు భరోసా నిధులు రైతుల బ్యాంకు ఖాతాలో జమ...

### - రైతు భరోసా నిధుల విడుదల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 21 ( తెలంగాణ పత్రిక ) 144 కోట్ల 84 లక్షల రైతు భరోసా నిధులు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో రైతు భరోసా పెట్టుబడి సాయం అందించుటకు వానాకాలం 2025- 26 సంవత్సరానికి గాను జూన్ 20 నాటికి మొదటి ఐదు రోజులలో 1,41,776 మంది రైతులకు 130,13,36,985 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కాగా, నేడు అనగా శనివారం రోజున 4,290 మంది రైతుల ఖాతాల్లో 14 కోట్ల 71 లక్షల 09 వేల 230 రూపాయలు జమ అయ్యాయని అన్నారు.నేటి వరకు జిల్లాలో మొత్తము లక్షా 46 వేల 066 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో రూపాయలు 144 కోట్ల 84 లక్షల 46 వేల 215 రూపాయలు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మనవరాలితో కలిసి కొత్తకుర్మ సత్తయ్య యోగాసనాలు

తుర్కయంజాల్ మున్సిపాలిటీ జూన్ 21 ( తెలంగాణ పత్రిక):-టీజీ క్యాబ్ వైస్ చైర్మన్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తన మానవరాలితో కలిసి యోగాసనాలు వేశారు.తుర్కయంజాల్ లోని తన నివాసంలో 11వ అంతర్జాతీయ యోగా డే జరుపుకొన్నారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.యోగాతో శరీరం,మనసు,ఆత్మ ఆరోగ్యంగా ఉంటాయన్నారు.యోగా చేయండి,ఒత్తిడిని తగ్గించండి,ఆనందంగా జీవించండని సత్తయ్య సూచించారు.



# యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చు. డిసిపి కరుణాకర్

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 21 ( తెలంగాణ పత్రిక ) యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చునీ డిసిపి కరుణాకర్ అన్నారు.శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్.కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి జ్యోతి ప్రజలను చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, యోగ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలనీ, యోగా ద్వార రోగాల బారిన పడకుండా కాపాడు కోవచ్చునీ, పిల్లల నుండి పెద్దల వరకు యోగా చేయ్యవచ్చునీ, యోగ చేస్తే శారీరక,






మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చునీ అన్నారు. అసంక్రమిత వ్యాధులు సోకకుండా మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ లైఫ్ స్టైల్ మాడిఫికేషన్ చేసుకోవడానికి యోగా చాలా అవసరం అన్నారు. అనంతరం యోగ సేవలు అందించిన ఉద్యోగులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజగోపాల్, రామచంద్ర మిషన్ ప్రతినిధి అంజనా దేవి, పతంజలి యోగ నుండి మమత , జిల్లా ఆయుష్ ఇంచార్జి డాక్టర్ అరుణ, వైద్య అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు రామచంద్ర మిషన్ యోగ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొంతుపల్లిలో ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం.. కాపర్ వైరును దొంగిలించిన దుండగులు..

**- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి.**

వీణవంక ప్రతినిధి,జూన్ 21( తెలంగాణ పత్రిక).వీణవంక మండలం బొంతుపల్లి గ్రామ శివారులోని శుక్రవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసి, అందులోని కాపర్ వైర్లు దొంగిలించారని, కత్రవెల్లి శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా, శనివారం వీణవంక ఎస్సై నమోదు చేసుకొని, దర్యాప్తులో భాగంగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 21 (తెలంగాణ పత్రిక) నిత్యం యోగా చేయడం ద్వారా శారీరక, మానసికంగా, ఉల్లాసంగా జీవనాన్ని కొనసాగించవచ్చని ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి అజయ్ కుమార్ అన్నారు.శనివారం ఆలేరు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి జడ్జి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ దైనందిక జీవితంలో యోగాను ప్రతి ఒక్కరూ అంతర్భాగంగా చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో ఆలేరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు, న్యాయవాదులు తుంగ హరికృష్ణ, పారునది



రవికుమార్,సిద్ధులు,తోటకూర రాజు,న్యాయస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం...

కామారెడ్డి ,జూన్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విద్యార్థులు అనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చును కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది మన మానసిక, శారీరక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే ఒక సంపూర్ణ జీవన శైలి. యోగా ద్వారా మనలో శాంతి, స్థైర్యం, ధైర్యం మరియు మానసిక ఓర్పు ఏర్పడతాయి.ప్రతిరోజూ కొద్ది సేపు యోగా చేయడం ద్వారామన ఆరోగ్యం మెరుగవుతుందిఒత్తిడి (స్ట్రెస్) తగ్గుతుందిపని సామర్థ్యం పరుగుతుందిఆత్మవిశ్వాసం పెరుగుతుందిభారతీయ సంప్రదాయం నుండి ఉద్భవించిన యోగా ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది.ఈ సందర్భంగా మనమందరం సంకల్పించుకుందాం ప్రతిరోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగాకు కేటాయించి ఆరోగ్యకరమైన జీవనాన్ని అలవాటు చేసుకుందాం.యోగా సాధన వల్ల శరీర ఆరోగ్యం మాత్రమే కాకుండా మనశ్శాంతి, ఒత్తిడి నుంచి విముక్తి కూడా లభిస్తుందని వివరించారు.గౌ. ప్రధాన న్యాయమూర్తి యోగా సాధనలో పాల్గొన్న అందరినీ అభినందిస్తూ, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని పాటించవచ్చని పిలుపునిచ్చారు. యోగా శిక్షకుడు ప్రశాంత్ వివిధ యోగాసనాలు ప్రాణాయామాలు ప్రదర్శించారు. ఆయన నేతృత్వంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది యోగా




సాధన చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులుటీ నాగరాణి సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి, డా. ఎస్ సుమలత , సీనియర్ సివిల్ జడ్జి, కామారెడ్డి, శ్రీమతి దీక్ష , అదనపు జూనియర్ సివిల్ జడ్జి,కామారెడ్డి తో పాటు జిల్లా కోర్ట్ ప్రధాన పరిపాలన అధికారి లక్ష్మి కాంత్ సూపెరింటెండెంట్స్ భుజంగరావు, చంద్రసేన్ రెడ్డి, శ్రీధర్, నాగేంద్ర , బార్ అసోసియేషన్ సభ్యులు సురేందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రాజగోపాల్ గౌడ్ ఇతర న్యాయవాదులు శ్యామ్ గోపాల్ రావు, మాయా సురేష్,శ్రీనివాస్ రావు, చిరంజీవి, కోర్టు సిబ్బంది, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# ఆర్థిక సహాయం అందించిన కత్తి కార్తిక గౌడ్

దుబ్బాక, జూన్21(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన పల్లె అనిల్ కుమార్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, అశోక్, కృపావరం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరా అన్ని వర్గాల ప్రజలకు నిరంతరాయంగా అందించాలి.

**- విద్యుత్ శాఖ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 21 ( తెలంగాణ పత్రిక ) జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యుత్ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,వర్షాకాలంలో విద్యుత్ సరఫరా అంతరాయం కల్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 7 సబ్ డివిజన్ పరిధిలో అవసరమైన మేర విద్యుత్ పోల్స్ అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. లైన్ మేన్ అప్రమత్తంగా ఉంటూ ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లూజ్ వైర్లను టైట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, అందులో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల పై నుంచి వెళ్ళే హై టెన్షన్ వైర్ల తరలింపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్.ఈ ఎన్.పి.డి.సి.ఎల్ మాధవ రావు, డీఈ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధన చేయడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది

**- ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**

వెల్దుర్తిమండలం, జూన్, 21 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని యోగ సాధన చేయడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. సూర్య నమస్కారాలు, యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ వల్ల కలిగే లాభాలను వివరించారు. ప్రతిరోజు గంటపాటు యోగా సాధన చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పఠణ శక్తి పెరుగుతుందని ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం సుజన, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, వెంకట్ స్వామి, చార్లీ, జయసుధ, శైలజ, అర్చన తదితరులు పాల్గొన్నారు



# నూతన బస్సు సర్వీస్ లను ప్రారంభించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

నర్సంపేట జూన్ 21 తెలంగాణ పత్రిక తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ప్రయాణికుల సౌకర్యం కొరకు కేసముద్రం, నెల్లికుదురు -తొర్రూర్, దబ్బీర్ పేట గ్రామాలకు పల్లెవెలుగు సర్వీస్ లు నర్సంపేట నుండి హన్మకొండకి ఉదయం 05.45, 7.00గంటలకుమొదటి ట్రిప్పు నుండి ప్రతీ గంట పదిహేను నిమిషాలకు ఒక డీలక్స్ బస్సు సర్వీస్ ను నడుపనున్నట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. ఇట్టి సదావకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాలు నర్సంపేట బస్టాండ్ నుండి ఉదయం 6.45,సాయంత్రం 4.00గంటలకు ఎల్లాయిగూడెం, గుండెంగ, నాగారం నుండి కేసముద్రం వరకు, ఉదయం 07.30,12.15,సాయంత్రం 04.15కి నర్సంపేట నుండి ఇనుగుర్తి, నెల్లికుదురు నుండి తొర్రూర్ కి, నర్సంపేట నుండిఉదయం 7.15సాయంత్రం 05.15కి అశోక్



నగర్, దబ్బీర్ పేట గ్రామాలకు పల్లె వెలుగుసర్వీస్.నర్సంపేట నుండి హన్మకొండకి ఉదయం 5.45,7.00గంటల నుండి డీలక్స్ సర్వీస్ ప్రతీ గంట పదిహేను నిమిషాలకు నడుపబడును.

# అతివేగంతో అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు



దుబ్బాక, జూన్21(తెలంగాణ పత్రిక):కారు అతివేగంగా వెళుతూ అదుపుతప్పి చెట్టును ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన కుంట దుర్గాప్రసాద్ (36) గత కొద్ది రోజులుగా హైదరాబాద్ లో కార్ డ్రైవర్ గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం తమ్ముని కూతురు ఫంక్షన్ కి రాయపోల్ వచ్చాడు. శనివారం ఉదయం సిద్దిపేట నుంచి



హైదరాబాద్ వెళ్తానని రాయపోల్ నుంచి బయలుదేరాడు. సిద్దిపేట వెళ్లే క్రమంలో మార్గమధ్యలో మంతూర్ గ్రామ సమీపంలో అజాగ్రత్తగా, అతివేగంతో వెళ్లి కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్ కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి గమనిస్తే దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు కుంట నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.

# నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- బిఆర్ఎస్ నాయకులు నూనె కుమార్**

కొండపాక, జూన్ 21,(తెలంగాణ పత్రిక):నిరుపేదలు సిఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అన్నారు. శనివారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ల సహకారంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, గోనే శ్రీనివాస్ లతో కలిసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్ నలుగురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు పోతుగంటి బాలయ్య 60000, పాశం విజయ 21000, దయ్యాల రేణుక 10000, గొడుగు నరసయ్య లకు 5500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఏదైనా అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నట్లయితే డిశ్చార్జ్ అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్రబోయిన కనకయ్య,



ఎండి.మగ్దుమ్, బస్వరాజు నవీన్ చంద్, పిండి పవన్, గిరాయపల్లి యాదగిరి, బొల్లారం ప్రశాంత్, పాశం రవీందర్, గుర్రాల రాజు, మెరుగు శివకుమార్, బాకి నవీన్, శ్రీకాంత్ ముదిరాజ్, కృష్ణమూర్తి నేత, తిరుపతి సాయి కిరణ్ ముదిరాజ్, మోత్కు హరీష్ ముదిరాజ్, గాదగోని రాకేష్ గౌడ్, ఆరేళ్ల అఖిల్ గౌడ్, నీరటి ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..?

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలి



- ఐలేని మల్లికార్జున్ రెడ్డి, టిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధిహుస్నాబాద్ జూన్ 21 (తెలంగాణ పత్రిక)ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి అయి లేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కీ ప్రజల్లో వచ్చే ఆదారణ చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేక పోతుందని,ప్రజా సమస్యలపై నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందుకే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని, ప్రజా సమస్య ల పై ప్రశ్నించే గొంతులను అణచి వేయడమే పనిగా పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తుందని ఆయన అన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలని అమలు చేయాలనే ఆరాటం కనబడుటలేదని కేవలం బి ఆర్ యస్ పార్టీ నాయకులను అక్రమ కేసులు పెట్టి బయపెట్టాలని చూస్తుందని బి ఆర్ యస్ పార్టీ ఒక పోరాట పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసే బెదిరింపులకు బి ఆర్ యస్ పార్టీ బయపడదని కనీసం ఎప్పటికైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన పై దృష్టిపెట్టి ప్రజల సమస్య లు పరిష్కారించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై నిరంతరం గొంతు ఎత్తుతున్న బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకుల పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధిలు సుద్దల చంద్రయ్య, పార్టీ నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్, మేకల వికాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### - అక్కన్నపేట ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు



అక్కన్నపేట జూన్ 22 (తెలంగాణ పత్రిక)అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరుతూ శనివారం అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో ని కలిసి శనివారం వినతి పత్రం అందించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అమలవుతున్న పక్క ఇల్లు ప్రతి పేదవాడికి ఉండాలని సంకల్పంతో ప్రధానమంత్రి మోది తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తే అందులో సగం వాట కేంద్ర ప్రభుత్వం ఇస్తుందనే విషయాన్ని మర్చిపోయి కేవలం కాంగ్రెస్ పార్టీ వారే ఇస్తున్నారని చెప్పేసి గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టికి చెందిన వారికే ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇళ్లను కేటాయించడం జరుగుతుందని. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందే విధంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని ఎంపీడీవో దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. దీనిపైన తక్షణమే దృష్టి సారించి గ్రామంలో కార్యదర్శిల ద్వారా లిస్టు తీసుకుని అర్హులైన వారికి ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఇట్టి విషయం పైన పారదర్శకత పాటించి అర్హులను గుర్తించి న్యాయం చేయాలని అక్కన్నపేట మండల బిజెపి పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు . లేనియెడల బిజెపి మండల పార్టీ పక్షాన అర్హులైన కుటుంబాల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతూనే ఉంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్ .మడక రవికుమార్. మండల కార్యదర్శి కాషాబోయిన సుమన్ జన్నారపు కళ్యాణ్. జిల్లా కనకయ్య చడ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం చేస్తున్న న్యాయ సేవా సంస్థ




ఎల్లారెడ్డి, జూన్ 21(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు వివాదాలను పరిష్కరిస్తున్నారు.ఆయా గ్రామాల్లో భార్యాభర్తల మధ్య ఏర్పడుతున్న చిన్న చిన్న గొడవలను న్యాయ సేవా సంస్థ సభ్యులు కౌన్సిలింగ్ చేస్తూ సమస్యను పరిష్కరించడం వల్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సదాశివనగర్ మండల కేంద్రంలో గత రెండు నెలల క్రితం గ్రామపంచాయతీ కార్యాలయంలో న్యాయ సేవా సంస్థ కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సెంటర్లో ఆ సమస్త సభ్యులు అలీముద్దీన్,షేక్ అబ్దుల్ లతీఫ్,విజయ్ కుమార్ ప్రజల్లో ఏర్పడుతున్న పలు వివాదాలను పరిష్కరించడం ప్రజల్లో న్యాయంపై ఒక నమ్మకం వచ్చేలా దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్టుల్లో కేసులు పరిష్కరించడంలో జరుగుతున్న జాప్యాన్ని దృష్టిలో పెట్టుకొని న్యాయ సేవ సంస్థలను ఏర్పాటు చేశామన్నారు.న్యాయ సేవా సంస్థలు ప్రజల్లో తిరుగుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో కొంతవరకు సఫలీకృతం అవుతున్నారని ప్రజలు అనుకుంటున్నారు.ఏది ఏమైనా ఏళ్ల తరబడి కోర్టులో కేసులు వేసుకొని ఆర్థిక భారాన్ని గురి అయ్యే ప్రజలకు ఈ న్యాయ సేవ సమస్యల ద్వారా కొంతవరకు మేలు జరుగుతుందని తెలిపారు.

# యూరియా కొరత లేదు...రైతులు ఆందోళన పడవద్దు...





### - జిల్లా వ్యవసాయ అధికారి: తిరుమల ప్రసాద్

ఎల్లారెడ్డి, జూన్21(తెలంగాణ పత్రిక):రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సదాశివనగర్ మండలంలో అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమలప్రసాద్ అన్నారు.శనివారం పద్మాజీవాడి సోసైటీ కార్యాలయంను ఆయన సందర్శించి మాట్లాడారు.యాసంగి సీజన్ లో సాగు విస్తీర్ణం,రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 19900 యూరియా బస్తాలు రైతులకు సోసైటీలలో సరఫరా చేయడం జరిగిందని అన్నారు.మార్కెఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు,జిల్లా కోపెరేటివ్ మార్కెటింగ్ సోసైటీస్,రైతు ఉత్పత్తిదారుల సంస్థలుద్వారా రైతులకు అందుబాటులో ఉండేలా చేపట్టమన్నారు.రైతుల అవసరాలను సకాలంలో తీర్చేందుకు జిల్లాకు పది మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని,ప్రతి మండలంలో సొసైటీలు,ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా,సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.యూరియా సరఫరా అనేది నెల సప్లై ప్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుందని,రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదాన్నారు.జిల్లా యంత్రాగం,జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని,ఎటువంటి సమస్యలు ఉన్నా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,సొసైటీ చైర్మన్ గంగాధర్,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలక్ష్మి,గాయత్రి,సొసైటీ సీఈఓ గంగాధర్,రైతులు పాల్గొన్నారు.

# యోగా సాధన సమితి అధ్వర్యంలో ఓ గొప్ప ప్రజాహిత కార్యక్రమం




చర్ల జూన్ 21(తెలంగాణ పత్రిక) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 6 గంటలకు చర్ల కళాభవన్ వద్ద యోగా సాధన సమితి చర్ల వారి అధ్వర్యంలో ఓ గొప్ప ప్రజాహిత కార్యక్రమం చేపట్టారు. యోగా గురువులు మల్లాది శ్రీరామ మూర్తి, కీర్తి సురేష్, వేములపల్లి ప్రవీణ్, పెద్దాడ ఆశాలత తదితరుల ఆధ్వర్యంలోని యోగా సాధన సమితి వారిచే చర్ల మండలంలోని ఔత్సాహికులందరినీ ఓ చోటుకు చేర్చి, యోగాసానాలు, ధ్యానం, సూర్య నమస్కారముల ప్రాముఖ్యతలు వివరిస్తూ అందరితో యోగా చేపించారు. ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం టీం - చర్ల వారిచే కీ”శే పానెం పద్మావతి జయంతి సంధర్భంగా దాత పానెం శ్రీనివాసరావు, బోర్ మెకానిక్, చర్ల యోగా సభ్యులందరికీ వెజిటబుల్ సలాట్సు కీరా, క్యారట్, అరటిపండ్లు పంపిణీ చేసారు. మీకోసం మేమున్నాం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ఇటువంటి ప్రజోపకరమైన కార్యక్రమంను నిర్వహించిన యోగా సాధన సమితికి, దాత పానెం శ్రీనివాసరావుకు, విచ్చేసిన మండల పౌరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డాక్టరేట్ పట్టా పొందిన లరి సిరిసెడు గ్రామస్తుడు పరశురాం యాదవ్



హుజురాబాద్ జూన్ 21 (తెలంగాణ పత్రిక) కాకతీయ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్లో ఉన్నంత వర్గం దృక్పథాలు, స్థానిక సంస్థల తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో ఒక అధ్యయనం అనే అంశంపై పిహెచ్డి పూర్తి చేశాడు ఇల్లంతకుంట మండలం లోని సిరిసేడు గ్రామవాసి బేనావేన పరుశురాం యాదవ్ పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందాడు చిన్ననాటి నుండే విద్యను అభ్యసించడంలో ముందుండేవాడు ఎన్ని ఆటంకాలు ఎదురైనా కాకతీయ యూనివర్సిటీలో పిహెచ్డి చేసి పట్టా పొందాడు మొన్న వెలువడిన తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ పోస్టు సెలెక్ట్ అయ్యాడు ఇల్లంతకుంట మండలంలో ఉన్న గ్రామాలలో ఉన్న యువతకు ఇన్స్పైర్ గా నిలిచాడు. గ్రామస్తులు, బంధుమిత్రులు డాక్టరేట్ పొందిన పరశురాం కి కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు,స్నేహితులు,అభినందనలు తెలియజేశారు.

# పోతంగల్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు



పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 21. పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో అంతర్జాతీయ 11వ.యోగ దినోత్సవం సందర్భంగా అద్భుతమైన యోగాసనాలు కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు ప్రోటోకాల్ యోగాసనాలు డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో యోగ ఇన్స్టక్టర్ సతీష్ గౌడ్ వేయించడం జరిగింది. గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహకారంతో యోగా దినోత్సవ వేడుకలు విజయవంతం చేయడం జరిగిందని యోగ ఇన్స్టక్టర్ సతీష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ ఆకుల రాధిక సూపర్వైజర్ సుజాత యోగా ఇన్స్టక్టర్స్ డి.సతీష్ గౌడ్, జ్యోతి ఆశ వర్కర్లు మాజీ ఎంపీటీసీ పవన్ బిజెపి అధ్యక్షుడు ప్రకాష్ పటేల్ హనుమాన్లు బచ్చు తిలక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




ఇబ్రహీంపట్నం జూన్ 21 (తెలంగాణ పత్రిక ):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోల్ లో వీర పట్నం బిజెపి మండల అధ్యక్షులు గోదల శేఖర రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి,విశిష్ట అతిథి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నిట్టు శ్రీశైలం,ముఖ్య శిక్షక్ గా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పోరెడ్డి అర్జున్ రెడ్డి మాట్లాడుతూ యోగ యొక్క ప్రాముఖ్యత రోజు దినచర్యలో భాగంగా యోగ మనము అలవాటు చెసుకుంటే మన ఆరోగ్యం బాగుంటుంది అని అయన వివరించారు.ఈ యొక్క కార్యక్రమంలో యోగ కో ఆర్డినేటర్ దండే శ్రీశైలం యాదవ్,జిల్లా నాయకులు రమణ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,మొగిలి గణేష్,వేణుగోపాల్ రెడ్డి,రావుల మల్లేష్,కాయల బబ్బిత్ రెడ్డి,జంగం వెంకట్ రెడ్డి,ఎల్కరాజు,నరేష్ రజక,చింతల కృష్ణ ముదిరాజ్,ఎల్కరాజు,అశోక్ రజక,జిల్లా నాయకులు,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్త బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్దాంతకర్తకు ఘన నివాళులర్పించిన నాయకులు.



శంషాబాద్ ప్రతినిధి 21 తెలంగాణ పత్రిక.. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బి.ఆర్.ఎస్. పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయములో మండల్ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆద్వార్యములో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను ఈ సందర్భంగా కొన్ని ఆడారు. కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్, సాలివేంద్రి వెంకట్ రెడ్డి, హన్మంత్ ముదిరాజ్, గుంటి చరణ్, రాచమల్ల రమేష్, హీరేకర్ రవి తధితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నీ ప్రజలు వినియోగించుకోవాలి




కామారెడ్డి ,జూన్ 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) సీఎం సహాయనిధి పథకాన్ని నిరుపేదలు ఆరోగ్యం కోసం అవసరమైన చికిత్స కోసం అత్యవసరంగా చికిత్సలు పొందడం కోసం సీఎం సహాయ నిధి నుండి నిధులు ఇప్పించుటకు తాను సిద్ధంగా ఉన్నానని ఇంటి కోసం తన కార్యాలయం సిబ్బందిని కలిసి వివరాలు అందజేస్తే సరిపోతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారు కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్దిదారులకు శనివారం చెక్కులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో దోమకొండ మండల మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు